Rni Title Code No. TELTEL02115

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

సంపుటి : 1 సంచిక : 233 మేడ్చల్ మల్కాజ్‌గిరి 12 సెప్టెంబర్ 2023 మంగళవారం పేజీలు : 4

### చంద్రబాబు కోసం నిరవధిక నిరసన చేస్తాం..

బెంగళూరు: ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుబును వెంటనే విడుదల చేయకుంటే బెంగళూరు ఫ్రీడం పార్కులో నిరవధిక నిరసన చేపడతామని బీటీఎఫ్ ప్రతినిధులు కోకాకేశవ్, నవీన్, బాలాజీ తదితరులు ప్రకటించారు. నిరంతరంగా ఆందోళన చేస్తామన్నారు. ఫ్రీడంపార్కులో చంద్రబాబు మద్దతుదారుల నినాదాలు జోరుగా సాగాయి. బీటీఎఫ్ ముఖ్యులు హైమా, కె.వినోద్, పాండు, యోగేష్, బాలాజీ, నవీన్, లెనిన్, మధు, వెంకటేష్?తో పాటు ఓడీసీ మండల మాజీ కో–ఆప్షన్ మెంబర్ ఓడీసీ బాబు సహా వివిధ ప్రాంతాలకు చెందిన తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ‘17’పై దిగొచ్చిన బీఆర్ఎస్ సర్కార్




## జాతీయ సమైక్యతా దినోత్సవంగా జరపాలని నిర్ణయం

హైదరాబాద్ : సెప్టెంబరు 17పై అధికార బీఆర్ఎస్ ఎట్టకేలకు మౌనం వీడింది. ఆ రోజు జాతీయ సమైక్యతా దినోత్సవం పేరుతో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ ఎవరికి వారు వేర్వేరు పేర్లతో హైదరాబాద్ వేదికగా సభలు నిర్వహించేందుకు సిద్ధమయ్యాయి. కానీ, బీఆర్ఎస్ మిన్నకుండిపోవడంతో సెప్టెంబరు 17పై అధికార పార్టీ ఎందుకు స్పందించడంలేదన్న చర్చ మొదలైంది. దీనిపై ఒత్తిడి పెరగడంతో జాతీయ సమైక్యతా దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది. వాస్తవానికి ఏటా సెప్టెంబరు 17 వస్తోందంటేనే అధికార బీఆర్ఎస్ ఇరకాటంలో పడుతోంది. ఎందుకంటే.. సెప్టెంబరు17ను స్వతంత్ర దినోత్సవంగా జరపాలంటూ అప్పటి ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో డిమాండ్ చేశారు. దీంతో 2014లో స్వరాష్ట్రం సిద్ధించాక.. సెప్టెంబరు 17ను స్వతంత్ర దినోత్సవంగా నిర్వహిస్తారని అంతా భావించారు. కానీ, కేసీఆర్ స్వయంగా చేసిన డిమాండ్‌నే పక్కనబెట్టారు. ఉద్యమ సమయం నుంచే బీజేపీ కూడా సెప్టెంబరు 17ను విమోచన దినోత్సవంగా నిర్వహించాలని కోరుతూ వస్తోంది. మరోవైపు కమ్యూనిస్టులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట దినోత్సవంగా జరపాలనే డిమాండ్‌తో ఉన్నారు. వీటిపై కూడా స్పందించిన కేసీఆర్.. రాష్ట్రం వచ్చిన మొదట్లో తెలంగాణ ఏర్పాటైన జూన్ 2ను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. అంతగా జరపాలనుకుంటే ప్రతిపక్షాలు వారి పార్టీ కార్యాలయాల్లో జరపుకోవాలంటూ ఎద్దేవా చేశారు. వెరసి ఈ వ్యాఖ్యలన్నింటి నేపథ్యంలో 17వ తేదీ ప్రతీ ఏటా చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది కూడా కార్యక్రమాల నిర్వహణపై తర్జనభర్జన పడిన బీఆర్ఎసకు ప్రతిపక్షాలు తలపెట్టిన సభల సెగ తాకింది. దీంతో తాము కూడా జరపనున్నట్టు ప్రకటించింది. హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల్లో సీఎం కేసీఆర్ పాల్గొననున్నారు. అయితే జాతీయ సమైక్యతా దినోత్సవం పేరుతో గతేడాది మూడు రోజుల పాటు ప్రభుత్వ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించిన బీఆర్ఎస్.. ఈసారి మాత్రం పార్టీ వరకే సరిపెట్టేసింది. ప్రభుత్వం తరపున ఎలాంటి కార్యక్రమాలను ప్రకటించలేదు. కొద్ది నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరగనుండడమే ఇందుకు కారణంగా కనిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొనగా.. ప్రతిపక్ష పార్టీలన్నీ బహిరంగ సభలు, సమావేశాలు, క్షేత్రస్థాయిలో ప్రచారాలకు తెరలేపాయి. ఈ క్రమంలో సెప్టెంబరు 17ను కూడా ఘనంగా నిర్వహించాలని నిర్ణయించాయి. అందులో భాగంగానే బీజేపీ హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో సభ నిర్వహిస్తోంది. ఇందుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ముఖ్య అతి?థిగా తీసుకురావాలని యోచిస్తోంది. ఇక ఈ నెల 16, 17 తేదీల్లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలు హైదరాబాద్‌లోనే జరుగుతుండడంతో ఆ సమావేశాలకు పార్టీ అగ్రనేతలు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశాలను 17 సాయంత్రం భారీ సభతో ముగించే విధంగా పార్టీ కార్యాచరణ సిద్ధం చేసింది. మరోవైపు సీపీఐ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల పేరుతో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సభకు సన్నాహాలు చేస్తోంది.

**ప్రతిపక్షాల ఒత్తిడితోనే..! :** ప్రతిపక్షాలన్నీ 17వ తేదీని కీలకంగా వినియోగించుకుంటుండడంతో.. బీఆర్ఎస్ కూడా ఆ రోజుపై దృష్టి సారించి.. కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా శ్రేణులకు సూచించింది. రాష్ట్ర వ్యాప్త సభ లేకుండా ఎక్కడికక్కడే కార్యక్రమాలు నిర్వహించాలని మాత్రమే పార్టీ సూచించడంతో 17వ తేదీని ఈ సారి అధికార పార్టీ సభల్లేకుండానే సరిపెట్టనుంది. కానీ, ఇతర పార్టీలన్నీ భారీ ఎత్తున సభలు, సమావేశాలకు సమాయత్తం అవుతుండగా.. బీఆర్ఎస్ మాత్రం నామమాత్రంగానే వ్యవహరిస్తుండడంతో క్యాడర్‌లో కొంత అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమాలను కూడా ఎన్నికల కారణంగానే నిర్వహిస్తున్నారనే చర్చ పార్టీలోనే వ్యక్తమవుతుండడం గమనార్హం.

**‘సమైక్యత’కు మజ్లిస్ ఓకే :** మజ్లిస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. భారత యూనియన్‌లో హైదరాబాద్ విలీనం అయిన సెప్టెంబరు 17వ తేదీని జాతీయ సమైక్యత దినంగా జరపాలని నిశ్చయించింది. ఆ రోజు హైదరాబాద్‌లో బైక్ ర్యాలీతో పాటు బహిరంగ సభ నిర్వహించేందుకు విస్తృత స్థాయి ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబరు 17న ఆదివారం కలిసిరావడంతో నాంపల్లి యూసుఫేయిన్ దర్గా నుంచి మోటార్ సైకిళ్లపై ర్యాలీ ప్రారంభించి ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తూ మధ్యాహ్నం వరకు మాసబ్‌ట్యాంక్ హాకీ గ్రౌండ్ చేరుకోవాలని నిర్ణయించినట్టు మజ్లిస్ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం నిర్వహించే బహిరంగసభలో పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్‌తోపాటు పార్టీ ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్ ఒవైసీ, బలాల తదితరులు పాల్గొంటారని మజ్లిస్ అధికార ప్రతినిధి తెలిపారు. ప్రతిసారి ఈ రోజును విద్రోహ దినంగా పరిగణించి నిరసనలు ప్రదర్శించే మజ్లిస్.. ఈ ఏడాది ఆ రోజును సమైక్యత దినంగా జరుపుకోవడం చర్చనీయాంశంగా మారింది.



## తెలంగాణలో ఐదురోజులు వానలు.. ఆ జిల్లాల్లో భారీ వర్షాలు..!

తెలంగాలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని వెల్లడించింది. సోమవారం నుంచి బుధవారం వరకు పలుచోట్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఉరుములు మెరుపులతో మరికొన్ని జిల్లాలో వర్షాలు పడుతాయని అంచనా వేసింది.

శుక్రవారం నుంచి శనివారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, ములుగు జిల్లాల్లో భారీ వానలు పడే ఛాన్స్ ఉందన్న వాతావరణ శాఖ ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## కేటీఆర్‌పై బండి పోటీ.. కేసీఆర్‌పై రెండుచోట్ల, సిద్ధిపేటలో హరీష్‌పై ఎవరంటే..




హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బీజేపీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఓ కొలిక్కి వచ్చింది. ఈ వారం రోజుల్లో ఏ క్షణమైనా అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఊహాగానాలు తగ్గట్లుగానే సీఎం కేసీఆర్‌పై ఈటల రాజేందర్ బరిలోకి దిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే అభ్యర్థులు ఎంపికలో బీజేపీ ఓ స్ట్రాటజీతో ముందుకు పోవాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల కోసం.. బీజేపీ తొలి జాబితా విడుదలకు రంగం సిద్ధమైంది. బీఆర్ఎస్ మంత్రులను లక్ష్యంగా చేసుకుని.. బలమైన అభ్యర్థులను దించాలని బీజేపీ వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఓడినా.. తిరిగి ఎంపీలుగా వాళ్లకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ క్రమంలో.. గజ్వేల్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపైన.. హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను దింపే యోచనలో ఉంది. కేసీఆర్ పాపులారిటీని, గులాబీ దండు హవాను తట్టుకుని మరి.. హుజురాబాద్‌లో లోకల్ సెంటిమెంట్‌తో ఆయన ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇక సీఎం కేసీఆర్ పోటీ చేయబోయే కామారెడ్డిలో.. అర్వింద్‌ను పోటీ చేయించాలని భావిస్తోంది. అలాగే.. సిరిసిల్లలో కేటీఆర్‌పై బండి సంజయ్‌ను, సిద్ధిపేటలో హరీష్ రావు పై బూర నర్సయ్య గౌడ్‌ను బరిలో దింపాలనుకుంటోంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో సబితా ఇంద్రారెడ్డి పై కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కరీంనగర్ లో గంగుల కమలాకర్ పై గుజ్జుల రామకృష్ణా రెడ్డి, మహబూబ్ నగర్ లో శ్రీనివాస్ గౌడ్ పై డీకే అరుణ, నిర్మల్ లో ఇంద్రకరణ్ రెడ్డి పై మహేశ్వర్ రెడ్డి ఇలా.. కీలక నేతలనే బరిలోకి దింపాలని భావిస్తోంది. ఈ వారంలోనే మంత్రులపై పోటీ చేసే 15 మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదలయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# రథయాత్రలు రెడీ!

## సారథులేరీ..!?

హైదరాబాద్ : రాబోయే తెలంగాణా ఎన్నికల్లో గెలుపే టార్గెట్ గా బీజేపీ అనేక వ్యూహాలను రచిస్తోంది. ఇందులో భాగంగానే ఈనెల 26వ తేదీ నుంచి మూడు రూట్లలో మూడు యాత్రలను ఒకేసారి మొదలుపెట్టాలని డిసైడ్ అయ్యింది.

ఈనెల 26వ తేదీ నుండి 19 రోజుల పాటు ఏకబిగిన 4 వేల కిలోమీటర్లను కవర్ చేయాలని నేతలు డిసైడ్ అయ్యారు. ఈ యాత్రకు బీజేపీ నేతలు రథయాత్రలని పేరుపెట్టారు. ఈ యాత్రను మూడు జోన్లుగా వర్గీకరించి ముగ్గురు కీలక నేతల ఆధ్వర్యంలో రథయాత్రలు చేయడానికి రంగం రెడీ అవుతోంది. బాసర, సోమశిల, భద్రాచలం ప్రాంతాల నుండి ఒకే కాలంలో మూడు రథాలు బయలుదేరాలని పార్టీ డిసైడ్ చేసింది.

బాసర జోన్లో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలు వస్తాయి. మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలు సోమశిల జోన్లోకి వస్తాయి. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలు భద్రాచలం జోన్ పరిధిలోకి వస్తాయి. బాసర నుండి రాష్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సోమశిల జోన్ లో జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, భద్రాచలం నుండి హుజూరాబాద్ ఎంఎల్ఏ ఈటల రాజేందర్ రథయాత్రకు నాయకత్వం వహించబోతున్నారు. ఒకేరోజు అన్నీ రథయాత్రలు ప్రారంభం సాధ్యం కాకపోతే ఒక రోజు తేడాలో రథయాత్రలు ప్రారంభం అయ్యేట్లుగా నేతలు ప్లాన్ చేశారు. మూడు రథయాత్రలను అక్టోబర్ 14వ తేదీన హైదరాబాద్ లో ముగించాలని పార్టీ డిసైడ్ చేసింది. హైదరాబాద్ కు మూడు రథయాత్రలు చేరుకునే సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించాలని కూడా నిర్ణయించుకున్నారు. ఈ సభకు నరేద్రమోడీని ముఖ్యఅతిథిగా పిలవాలని ఆలోచిస్తున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే చాలామందిని సీనియర్లను రథయాత్రల్లో ఇన్వాల్వ్ చేస్తున్న పార్టీ కీలక నేతలు మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ ను మాత్రం దూరంగా పెట్టేశారు. నిజానికి తెలంగాణాలో రథయాత్రలన్నా, పాదయాత్రలన్నా పార్టీలో ట్రెండ్ సెట్ చేసింది బండి సంజయే అన్న విషయం అందరికీ తెలిసిందే. కాకపోతే బండితో చాలామంది నేతలకు ముఖ్యంగా పై ముగ్గురు నేతలకు ఏమాత్రం పడదు. నేతల మధ్య ఉన్న ఇగో సమస్యే పార్టీకి బాగా నష్టంచేస్తోందని వీళ్ళు గ్రహించటంలేదు.




## ‘బండి లేని బస్సు యాత్రలు’

# సంపాదకీయం

## ప్రత్యేక భేటీ... అమిత ఉత్కంఠ!

కేంద్ర ప్రభుత్వం ఈనెల 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. గత నెల 31న విపక్ష 'ఇండియా' కూటమి ముంబయిలో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికపై కసరత్తు చేస్తున్న సమయంలోనే ఇందుకు సంబంధించి ప్రకటన వెలువడింది. వాస్తవానికి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఇటీవలే ముగిశాయి. అంతలోనే మళ్ళీ 'ప్రత్యేక సమావేశాలు' ఏర్పాటు చేయడం ఆసక్తి రేకెత్తిస్తోంది. మన దేశంలో పార్లమెంటు 'ప్రత్యేక సమావేశాలు' నిర్వహించడం విచిత్రమేమీ కాదు. రాజ్యాంగ విరుద్ధమూ కాదు. కాకపోతే, ఇవి చాలా అరుదుగా జరుగుతుంటాయి. భారత రాష్ట్రపతి తాను అనుకూలమని భావించిన సమయంలో పార్లమెంటు ఉభయసభల సమావేశాలకు పిలుపివ్వాలని రాజ్యాంగంలోని 85వ అధికరణ చెబుతోంది. అయితే, రెండు సెషన్ల మధ్య కాలావధి ఆరు నెలలకు మించకూడదు. అందుకే- ఏటా బడ్జెట్, వర్షాకాల, శీతాకాల సమావేశాలను నిర్వహించడం పరిపాటి. అలాగని ఈ మూడు సందర్భాల్లోనే పార్లమెంటు భేటీ కావాలని రాజ్యాంగం ఎక్కడా చెప్పలేదు. స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తిచేసుకునే దిశగా భారత్ అడుగులు వేస్తున్న 'అమృత్ కాలం'లో అయిదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటుచేశారు. ఆ సందర్భంగా జరిగే చర్చలు ఫలవంతం కావాలని కేంద్రం ఆశిస్తున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వ్యాఖ్యానించారు.

**చరిత్రాత్మక సందర్భాల్లో...** దేశంలో ఆత్యయిక పరిస్థితి విధించే సమయంలో లోక్‌సభ ప్రత్యేకంగా భేటీ కావడం గురించి రాజ్యాంగంలోని 352వ అధికరణ చెబుతోంది. కానీ, ప్రస్తుత సందర్భం వేరు. గతంలో చేపట్టిన పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో చర్చలు సరైన దిశలో, అర్థవంతంగా జరిగాయి. పలు చారిత్రక సంఘటనలకు అవి వేదికలయ్యాయి. భారత్-చైనా యుద్ధ పరిస్థితిపై చర్చించేందుకు 1962లో నవంబరు ఎనిమిది-తొమ్మిది తేదీల్లో దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రేరణ మేరకు ప్రత్యేక సమావేశాలు జరిగాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125వ జయంతి సందర్భంగా, ఆయనకు నివాళులు అర్పించేందుకు 2015 నవంబరు 26-27 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక భేటీ నిర్వహించారు. ఆ సమయంలో రాజ్యాంగంపట్ల రాజకీయ నిబద్ధత గురించి చర్చించాలని నిర్ణయించారు. అదే ఏడాది నవంబరు 26ను కేంద్రం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది. భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించి యాభై ఏళ్లవుతున్న సందర్భంగా 1997లోనూ ఆగస్టు 26 నుంచి సెప్టెంబరు ఒకటి వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరిగాయి. వస్తుసేవల పన్నుకు (జీఎస్‌టీకి) సంబంధించి 2017 జూన్ 30న పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం నిర్వహించారు. అనంతరం జులై ఒకటి నుంచీ జీఎస్‌టీ అమలులోకి వచ్చింది. భారత్ స్వాతంత్ర్యం పొందిన సందర్భంగా 1947 ఆగస్టు 14-15 తేదీల్లో తొలి వేడుకల సమావేశాలు జరిగాయి. క్విట్ ఇండియా ఉద్యమం జరిగి యాభై ఏళ్లయిన సందర్భంగా 1992 ఆగస్టు తొమ్మిదినబీ స్వతంత్ర భారతికి పాతికేళ్లు నిండిన సమయంలో 1972 ఆగస్టు 14-15 అర్ధరాత్రి కూడా వేడుకలకు సంబంధించి సమావేశాలు నిర్వహించారు. 1997 తరవాత ఇప్పుడు మళ్ళీ సుదీర్ఘంగా అయిదు రోజులపాటు పార్లమెంటు ప్రత్యేకంగా భేటీ కానుంది. వీటి అజెండాను పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రకటించాల్సి ఉంది. రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం విపక్ష 'ఇండియా' తన వ్యూహాలకు పదునుపెడుతున్న సమయంలో ప్రత్యేక సమావేశ ప్రకటన వెలువడటం ఆ కూటమి పక్షాలను విస్మయానికి గురిచేసి ఉండవచ్చు. మహిళా రిజర్వేషన్‌తో పాటు ఇతర వివాదాస్పద బిల్లులను ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టవచ్చన్న ఊహాగానాలు వినిపించాయి. అయితే, 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' సాధ్యాసాధ్యాల పరిశీలనకు కేంద్రం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని కొలువుతీర్చింది. దాంతో అందరి దృష్టీ జమిలి ఎన్నికలవైపు మళ్ళింది. వాస్తవానికి ఈ అంశం 1983 నుంచీ చర్చల్లో నలుగుతోంది. 2018లో న్యాయసంఘం ముసాయిదా నివేదిక జమిలి ఎన్నికలపై మూడు ఐచ్ఛికాలను సిఫార్సు చేసింది. దేశంలో లోక్‌సభతో పాటు రాష్ట్రాల్లోని అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం ఎన్నో లాభనష్టాలతో కూడుకున్న పని. పైగా ఇందుకోసం చట్టాలు, నియమాలకు పెద్దయెత్తున సవరణలు చేయాల్సి ఉంటుంది. జమిలి కోసం రాజ్యాంగంలోని అధికరణలు 83(చట్టసభల కాలవ్యవధి), 85(లోక్‌సభ రద్దు), 172(రాష్ట్రాల చట్టసభల కాలవ్యవధి), 174(రాష్ట్రాల చట్టసభల రద్దు), 356(రాష్ట్రపతి పాలన)తో పాటు పదో షెడ్యూల్(ఫిరాయింపులవల్ల ఉత్పన్నమయ్యే అన్ని అనర్హత అంశాలను ఆరు నెలల్లోగా సంబంధిత ప్రిసైడింగ్ అధికారి నిర్ణయిస్తారని హామీ ఇవ్వడం) వంటివాటిని సవరించాలి. ఈ సవరణలను సగానికి తక్కువ కాకుండా రాష్ట్రాల శాసనసభలు ఆమోదించాలి. మరోవైపు, చట్టాల సవరణ కోసం ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని పలు సెక్షన్లకు మార్పులు చేయాల్సిన అవసరముంది. ప్రధానంగా సెక్షన్ 2('ఏకకాల ఎన్నికలు' అనే పదాన్ని చేర్చాలి), సెక్షన్ 14, 15(సాధారణ, శాసనసభల ఎన్నికల ప్రకటన)లను సవరించాలి. లోక్‌సభ, శాసనసభ వ్యవహారాల విధి విధానాలకు సంబంధించిన నిబంధనల్లోనూ మార్పులు అవసరమవుతాయి.

**జమిలి కోసమేనా? :** దేశంలో లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే విషయంలో ఎన్నో అభ్యంతరాలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయినప్పటికీ, కేంద్రం ఈ విషయంలో కొంతవరకు ముందడుగు వేసే అవకాశముంది. మిజోరం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. వచ్చే ఏడాదిలో అరుణాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, సిక్కిం, హరియాణాల్లోనూ అసెంబ్లీల గడువు ముగుస్తుంది. కేంద్ర ప్రభుత్వం వీటన్నింటితో సంప్రతింపులు చేపట్టి, లోక్‌సభతోపాటే ఈ రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలనూ నిర్వహించే అవకాశముంది. ఇప్పటికే ఫ్రాన్స్, జర్మనీ, ఇండొనేసియా, పోలాండ్, దక్షిణాఫ్రికా, స్పెయిన్, యూకేల్లో 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' విధానం అమలవుతోంది. భారత్‌లోనూ ఆ దిశగా జమిలి ఎన్నికల నిర్వహణ కోసమే పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపరుస్తున్నారేమో... రానున్న కాలమే వెల్లడిస్తుంది!

# నివాసాలు సరే.. కార్యాలయాలేవీ?



ములుగు : వాజేడు మండలంలో వాజేడు, దూలాపురం అటవీక్షేత్రాలను ఏర్పాటు చేసినా కార్యాలయ కార్యకలాపాలు మాత్రం వెంకటాపురం నుంచే సాగిస్తున్నారు. దూలాపురం రేంజి పరిధిలోని ఘణపురంలో అటవీశాఖ సిబ్బంది నివాస సముదాయాల వద్ద బోర్డును ఏర్పాటు చేసి ప్రభుత్వ అధికారుల కళ్లకు గంతలు కడుతున్నారు. వెంకటాపురం రేంజిని 2017లో వెంకటాపురం, వాజేడు, దూలాపురం అటవీ క్షేత్రాలుగా విభజించి, వెంకటాపురంలో డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. రికార్డుల పరంగా వాజేడు మండలంలో రెండు అటవీక్షేత్రాలను ఏర్పాటు చేసినప్పటికీ అధికారుల సౌలభ్యం కోసం కార్యకలాపాలను వెంకటాపురం నుంచే సాగిస్తున్నారు. చరవాణి సంకేతాల సమస్య ఉందని సాకు చూపుతున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన అటవీ క్షేత్రాలకు ప్రత్యేక కార్యాలయ భవనాలు లేవు. అటవీశాఖ సిబ్బంది నివాస భవనాలను నిర్మిస్తున్న అధికారులు కార్యాలయాలను విస్మరించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రూ.58 లక్షలతో నివాసాలు..వాజేడు అటవీ క్షేత్రం పరిధిలో విధులు నిర్వహించే పూసూరు బీటు అధికారికి సుమారు రూ.28 లక్షలతో నివాస భవనాన్ని నిర్మించారు. దానికి ఎదురుగా సెక్షన్ అధికారికి సుమారు రూ.30 లక్షలతో భవనాన్ని నిర్మిస్తున్నారు. రేంజిని ఏర్పాటు చేసిన తొలి ఏడాది మండలకేంద్రంలో ఓ అద్దె భవనంలో కార్యాలయం నిర్వహించారు. ఆ తర్వాత వచ్చిన అధికారులు అద్దె భవనంలోని కార్యాలయాన్ని ఖాళీ చేసి వెంకటాపురం నుంచి కార్యకలాపాలు సాగిస్తున్నారు. వాజేడులో కార్యాలయ భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఇతర ఏ ప్రభుత్వ శాఖకు లేని నెట్‌వర్క్ సమస్యను సాకుగా చెబుతూ వెంకటాపురంలో కార్యకలాపాలు సాగిస్తున్నారు. అక్కడ రెండు ఇరుకు గదుల్లో విధులు నిర్వర్తిస్తున్నారు.

అవకాశమున్నా ఆసక్తి చూపడం లేదు

వాజేడులో కార్యాలయాల ఏర్పాటుకు అవకాశమున్నా అధికారులు ఆసక్తి కనబరచడం లేదు. వాజేడు అటవీక్షేత్రం పరిధిలోని బొగత జలపాతం సమీపంలో సుమారు రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన అటవీశాఖ అతిథి గృహం నిరుపయోగంగా ఉంటోంది. మండల కేంద్రంలో అటవీక్షేత్రాల కార్యాలయాల నిర్వహణకు ఐటీడీఏ ఆధ్వర్యంలోని సెల్ఫ్‌మేనేజ్‌మెంట్ భవనం కూడా ఖాళీగా ఉంది. పోలీస్ స్టేషన్ సమీపంలోని పాత అతిథిగృహానికి మరమ్మతులు చేస్తే వినియోగంలోకి వస్తుంది. స్త్రీశక్తిభవన్‌లో (సెర్ప్) ఉపాధిహామీ పథకం ఖాళీ చేసిన ఓ భాగం ఖాళీగానే ఉంది. ఇన్ని ప్రత్యామ్నాయాలున్నా దృష్టి సారించకపోవడమేంటన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపాదనలు పంపాం..చంద్రమౌళి, ఎఫ్ఆర్‌వో, వాజేడుఅటవీక్షేత్రం కార్యాలయం, రేంజి అధికారి నివాసం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. మంజూరైన వెంటనే నిర్మాణాలు చేపడతాం. ప్రస్తుతం డివిజన్ కార్యాలయానికి సమీపంలో కార్యాలయాలు ఉండాలనే ఉద్దేశంతో వెంకటాపురంలో కార్యకలాపాలు సాగిస్తున్నాం.

# నిధులు రాక.. పనులు కదలక..!

మహబూబాబాద్: గ్రామపంచాయతీ కార్యాలయాలకు సొంత గూడు కరవైంది. సొంత భవనాలున్నా చాల చోట్ల శిథిలావస్థకు చేరాయి. నూతన భవనాల నిర్మాణం చేపట్టిన కొన్ని చోట్ల నిధుల కొరతతో అసంపూర్తిగానే మిగిలాయి. సొంత భవనాలున్న చోట సరిపడా విశాలమైన గదుల్లేవు. దాంతో సామగ్రిని, ముఖ్యమైన దస్త్రాలను భద్రపరచడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అసౌకర్యాల మధ్య పంచాయతీ పాలకవర్గం, అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్నారు. నిధులున్నా సదుపాయాలపై దృష్టి సారించడం లేదు. జిల్లాలో 2016-17 సంవత్సరంలో 57 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి అనుమతులు వచ్చాయి. వీటికి ఉపాధిహామీ పథకం ద్వారా తొలుత ఒక్కొదానికి రూ.13 లక్షల చొప్పున నిధుల కేటాయించగా అవి సరిపోవడం లేదంటూ ఒక్కొదానికి మరో రూ. 3 లక్షలు కేటాయిస్తూ రూ.16 లక్షల చొప్పున మంజూరు చేశారు. ఈలెక్కన 57 భవనాలకు రూ. 9.12 కోట్లు కేటాయించారు. అయినా సరిపోవడం లేదంటున్నారు పలు చోట్ల అసంపూర్తిగా భవనాలుండడంతో అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఇప్పటికైన పంచాయతీరాజ్ ఇంజినీరింగ్‌శాఖ అధికారులు, పాలకులు స్పందించి సరిపడు నిధులు కేటాయించి భవనాలను పూర్తి చేయించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇబ్బందులు ఇవీ.. తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం లేదు. గ్రామసభల నిర్వహణకు సరిపడా స్థలాలు లేవు.వర్షాకాలంలో పాత భవనాలు కురుస్తున్నాయి. గ్రామానికి సంబంధించిన విలువైన దస్త్రాలు తడిసిపోతున్నాయి.సమావేశాలు పంచాయతీ వద్ద కాకుండా మరో చోట నిర్వహించాల్సి వస్తోంది.మహబూబాబాద్ మండలం పర్వతగిరి నూతన గ్రామపంచాయతీ భవనం అధికారుల పట్టింపు లేకపోవడంతో అసంపూర్తిగా ఉండిపోయింది. ఉపాధిహామీ పథకంలో సర్కారు 2016-17లో రూ.13 లక్షల నిధులను మంజూరు చేయగా 2018లో శంకుస్థాపన చేశారు. పనులు నత్తనడకనే కొనసాగుతున్నాయి. మూడేళ్ల పాటు పిల్లర్ల స్థాయిలోనే నిలిచాయి. కొత్తపాలక వర్గం కొలువుదీరిన వెంటనే శ్లాబ్ పోశారు. పనులు పూర్తై కొత్త భవనంలో కార్యకలపాలు కొనసాగుతాయని ప్రజలు ఆశించారు. నిరాశే మిగిలింది.

దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 2018లో ఉపాధిహామీ పథకం ద్వారా రూ.16 లక్షల నిధులు కేటాయించింది. గుత్తేదారులు నిర్మాణ పనులు చేపట్టారు. నిధులు సరిపోకపోవడంతో కేవలం సర్పంచి గది, స్లాబ్, చిన్నపాటి హాల్ పూర్తయ్యాయి. అసంపూర్తి పనులతో రికార్డులకు, ఇతర సామగ్రికి భద్రత కరవైంది. ఆరబయటనే సభలు, సమావేశాలు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయిస్తే సరిపోతుందని సర్పంచి చెబుతున్నారు.

శిథిలావస్థలో ఉన్న ఈ పెంకుటిల్లు నెల్లికుదురు మండలం రావిరాల గ్రామపంచాయతీ కార్యాలయం. వర్షం వస్తే కురుస్తూ కూలిపోయే స్థితిలో ఉంది. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్‌శాఖ ఆధ్వర్యంలో కొత్త భవనం నిర్మించాలనుకున్నారు. ఇందుకు 2017లో ఉపాధి హామీలో రూ.16 లక్షల నిధులు కేటాయించారు. 2019లో పనులు మొదలుపెట్టారు. నిధులు సకాలంలో రాక పనులు మధ్యలోనే వదిలేశారు. ఫలితంగా శిథిలమైన పాత భవనంలోనే పాలన వ్యవహారాలు కొనసాగిస్తూ అవస్థలు పడుతున్నారు.

డోర్నకల్ మండలం చిల్కోడులో అసంపూర్తిగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం. ఏడేళ్ల నుంచి అసంపూర్తిగానే ఉంది. పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో దీని నిర్మాణం చేపట్టారు. ఉపాధిహామీ పథకంలో రూ.13 లక్షల నిధులను కేటాయించారు. 2016లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ శంకుస్థాపన చేశారు. నిధుల లేమి కారణంగా నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేశారు. ప్రస్తుతం అద్దె భవనంలో గ్రామ పంచాయతీని నిర్వహిస్తున్నారు. సమావేశాల నిర్వహణకు పాలకులు ఇబ్బందులు పడుతున్నారు.

# నాలుగేళ్లుగా.. ముందుకు సాగని అభివృద్ధి పనులు

జనగామ : జనగామ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి, సుందరీకరణ పథకం పనులు నాలుగేళ్లుగా నత్తనడకన సాగుతున్నాయి. ఈ పనులకు తెలంగాణ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టీయూఎఫ్ఐడీసీ) నుంచి రూ.30 కోట్లు మంజూరయ్యాయి. 2018లో మంజూరైన పనులకు గత కౌన్సిల్ హయాంలో శ్రీకారం చుట్టారు. ప్రస్తుత కౌన్సిల్ హయాంలో సమీకృత మార్కెట్ తదితర పనులకు మరోసారి శంకుస్థాపన చేశారు. ప్రధాన రహదారులు, విభాగిని నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నాయి.

నిలిచిన విభాగిని నిర్మాణం

పట్టణ సుందరీకరణ పనుల్లో.. రహదారుల అభివృద్ధి, విభాగినుల నిర్మాణం, కేంద్రీకృత విద్యుత్తు దీపాల ఏర్పాటు ముఖ్యమైనవి. హైదరాబాద్ రహదారి మినహా మూడు వైపులా విభాగిని నిర్మాణం పూర్తయింది. హైదరాబాద్ రహదారిలో విభాగిని నిర్మాణాన్ని రెండు ప్యాకేజీలుగా విభజించారు. చౌరస్తా నుంచి హౌసింగ్ బోర్డు వరకు రూ.197 కోట్లతో 2250 మీటర్ల నిర్మాణ పనులను వర్షాకాలానికి ముందు ప్రారంభించారు. భారత్‌గ్యాస్ కార్యాలయం వరకు చేపట్టి నిలిపివేశారు. దీనిపై గతేడాది నవంబరులో 'ఈనాడు'లో కథనం ప్రచురితం కావడంతో మళ్లీ ప్రారంభించారు. జీడికల్ క్రాస్ రోడ్డు వరకు పనులు పూర్తయ్యాయి. ఇక్కడి నుంచి హౌసింగ్‌బోర్డు కాలనీ వరకు సుమారు 700 మీటర్ల మేర పనులు జరగాల్సి ఉంది. నెల రోజులకు పైగా పనులు నిలిచిపోయాయి. హౌసింగ్ బోర్డు నుంచి పెంబర్తి క్రాస్ రోడ్డు వరకు రూ.1.18 కోట్లతో 1350 మీటర్ల పొడవైన విభాగిని నిర్మాణంలో పునాది పనులను ప్రారంభించారు. ఎండలో పనులు చేపడితే, 21 రోజుల పాటు క్యూరింగ్ చేయకపోతే నాణ్యత దెబ్బ తింటుందని నిపుణులు అంటున్నారు.

మార్పులు.. కుదింపులుమురుగునీటి మళ్లింపునకు రూ.4 కోట్లతో భూగర్భ పైపులైన్ పనులు చేపట్టారు. రూ.2 కోట్లతో పనులు చేపట్టి నిలిపివేశారు. మిగులు నిధులతో హైదరాబాద్ రహదారికి బీటీ వేశారు. చౌరస్తాలో నాలుగు ప్రధాన రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది. హైదరాబాద్ రోడ్డులో చౌరస్తా నుంచి ఏకశిల పబ్లిక్‌స్కూల్ వరకు 220 మీటర్ల మేర అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది. ఆదర్శమార్కెట్ నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించారు. ఈలోగా ప్రభుత్వం సమీకృత మార్కెట్ పథకంలో రూ.4.50 కోట్లు మంజూరు చేయడంతో ఇదే మార్కెట్‌ను విస్తరించాలని ప్రతిపాదించారు. పనులు పురోగతిలో ఉన్నాయి.

ఆగమాగం.. రూ.5 కోట్ల పనులువివిధ వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఈ పథకం నుంచి రూ.5 కోట్లు కేటాయించారు. వీటిని నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. వీటిలో కొన్ని పనులను దక్కించుకున్న గుత్తేదార్లు.. ఇతరులకు అప్పగించారు. మూడో ప్యాకేజీ పనులు పూర్తి కావాల్సి ఉంది. రూ.5 కోట్ల పనుల్లో ఇంకా రూ.2 కోట్ల పనులు పూర్తి కాలేదు. ఎక్కడెక్కడ ఎన్ని నిధులతో, ఏ పనులు చేపట్టారో వార్డు సభ్యులకు, ఇంజినీరింగు అధికారులకు స్పష్టత లేదు. దీనిపై లో కథనం ప్రచురితం కావడంతో విచారణ చేపట్టారు.

పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం

చంద్రమౌళి, డీఈహైదరాబాద్ రహదారిలో జీడికల్ క్రాస్ రోడ్డు నుంచి హౌసింగ్ బోర్డు వరకు చేపట్టాల్సిన పనులు నిలిచిపోయాయి. తిరిగి పనులను ప్రారంభించేందుకు గుత్తేదారు రాళ్లను సిద్ధం చేయిస్తున్నారు. ఇక్కడి నుంచి పెంబర్తి క్రాస్ రోడ్డు వరకు విభాగిని ప్రాథమిక దశ పనులు మొదలయ్యాయి. ప్యాకేజీ పనుల పురోగతిని పరిశీలించి, మిగిలినవి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాము.

# ధ్రువీకరణ కావాలా.. చేయి తడపాల్సిందే!

గోదావరిఖని : గోదావరిఖనిలోని గాంధీనగర్‌కు చెందిన ఓ వ్యక్తి ఇంటివద్దే చనిపోయాడు. అతని కుటుంబ సభ్యులు మరణ ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకున్నా జారీచేయకుండా ఏడాది కాలంగా తిప్పుతున్నారు. అనేక కారణాలు చెబుతూ ధ్రువీకరణ పత్రం జారీ చేయడం లేదని బాధిత కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు అవసరమైన మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేయకుండా నగరపాలక సిబ్బంది కొందరు వేధించారని గోదావరిఖని పట్టణంలోని బాధిత కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేశారు. అనేక కారణాలు చెప్పి సిబ్బంది వేధింపులకు గురిచేయడంతో డబ్బులు చెల్లించేందుకు ఒప్పుకున్నామని తెలిపారు. డబ్బులు తీసుకున్న తరువాతే పత్రాన్ని అందించారని వివరించారు. స్థానిక శివాజీనగర్‌కు చెందిన ఓ మహిళ సింగరేణి ఆస్పత్రిలో ప్రసవించింది. పాపకు జన్మనిచ్చిన ఆ కుటుంబ సభ్యులు జనన ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకున్నారు. సాధారణంగా ఆస్పత్రిలో జన్మించిన వారి వివరాలతో రికార్డు నగరపాలక కార్యాలయానికి వెళ్తుంది. అయినా సిబ్బంది ఎలాంటి రికార్డు లేదని వేధింపులకు గురిచేశారని కుటుంబీకులు తెలిపారు. చివరికి నగరపాలక సంస్థలో పనిచేసే మరో సిబ్బంది అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో జారీ చేసినట్లు సమాచారం.పట్టణంలోని అడ్డగుంటపల్లికి చెందిన ఓ వ్యక్తి చనిపోయాడు. కుటుంబ సభ్యులు మరణ ధ్రువీకరణ పత్రంకోసం దరఖాస్తు చేసుకున్నారు. రికార్డు లేదని పత్రం జారీ చేయలేదు. మృతుడి భార్య నగరపాలక స్వయం సహాయక సంఘాల్లో ముఖ్య సభ్యురాలు. అయినా చేతిలో డబ్బులు పెడితేనే పత్రం జారీ చేశారని కుటుంబీకులు వివరించారు.రామగుండం నగరపాలక సంస్థలో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో అవినీతి దందా సాగుతోందన్న విమర్శలు జోరందుకుంటున్నాయి. చేయి తడిపిన వారికే అవి దక్కుతున్నాయని.. లేదంటే పత్రాలు ఇవ్వడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటే మీసేవా కేంద్రాల ద్వారా పొందాల్సిన జనన,



మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో కొంతమంది సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. సిటిజన్ చార్టర్ ప్రకారం జననానికి మూడు రోజులు, మరణానికి వారం రోజుల్లో పత్రాలను జారీ చేయాలి. కాగా చేతిలో డబ్బులు పడితే కాని కొందరు సిబ్బంది వాటిని జారీ చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇవ్వకుంటే నెలల తరబడి తిప్పుకుంటున్నారని.. ప్రతీదానికి ఒక రేటు నిర్ణయించి మరీ వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది ఆగడాలు మితిమీరుతున్నాయని చెబుతున్నారు.

ఏరియాల వారీగా...జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు సిబ్బంది ఆయా ఏరియాలను పంచుకున్నట్లు సమాచారం. 25 డివిజన్‌లు ఒకరికి, మరో 25 డివిజన్‌లు మరొకరికి కేటాయించుకున్నట్లు తెలుస్తోంది. వీరు క్షేత్రస్థాయిలో మరో ఇద్దరు సహాయకులను నియమించుకొని దందా సాగిస్తున్నారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాల్సిన సిబ్బంది నేరుగా అక్కడికి వెళ్లకుండా సహాయకుల ద్వారా విచారణ పేరుతో దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి డబ్బుల విషయమై ఒప్పందం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. దరఖాస్తుదారులు అందుకు అంగీకరించకుంటే నెలలు గడచినా అవసరమైన పత్రాలు జారీ కావడం లేదు. వసూలు చేసిన డబ్బులు కింది నుంచి పై స్థాయి వరకు పంపకాల ద్వారా చేరుతున్నట్లు సమాచారం. ఈ దందా విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన కనిపించలేదని దరఖాస్తుదారులు వాపోతున్నారు. రామగుండం నగరపాలక పరిధిలో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి నెలకు రూ.లక్షల్లో దరఖాస్తుదారుల నుంచి వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. నగరపాలక పరిధిలో నెలకు సుమారుగా 150 వరకు మరణాలుంటాయి. మరణ ధ్రువీకరణ పత్రాలు అవసరం తప్పనిసరిగా ఉన్న బాధిత కుటుంబీకులు వందకు పైగానే ఉంటారు. జననాలు ఇంత కంటే ఎక్కువ స్థాయిలోనే ఉంటాయి.

## నేతల వాటాలు.. రియల్ వంచనలు

సిరిసిల్ల: అనధికార లేఅవుట్లు అధికారులు, నాయకులకు బంగారు బాతుల్లా మారాయి. నాయకులకైతే వెంచర్‌లో వాటా, అధికారులకు మామూళ్లు ఇవ్వాల్సిందే. ఇలా చేస్తే నిబంధనలు పట్టవు. చక్కగా విక్రయాలు చేసుకోవచ్చు. పలుకుబడి ఉంటే పురపాలికలకు, పంచాయతీలకు కేటాయించిన పదిశాతం లేఅవుట్ స్థలాలు సైతం రిజిస్ట్రేషన్ జరిగిపోతాయి. ఒకప్పుడు జిల్లా కేంద్రం, పురపాలికలకే పరిమితమైన రియల్ వ్యాపారం ఇప్పుడు మండలాలు, గ్రామాలకు పాకింది. అనుమతి లేని దందాలో రియల్టర్ల మాయలో పడ్డ కొనుగోలుదారులపై పన్నుల భారం పడుతోంది. జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల పురపాలికలతోపాటు వేములవాడ గ్రామీణం, తంగళ్లపల్లి, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, కోనరావుపేట, చందుర్తి మండలాల్లో వెంచర్లు విస్తరిస్తున్నాయి. ఎకరాకు రూ.50 లక్షల నుంచి రూ.కోటిలోపు కొనుగోలు చేసి ప్లాట్లగా మార్చి దానిపై ఐదారు రెట్లు ఆర్జిస్తున్నారు. అనుమతుల్లేని ప్లాట్లు కొనుగోలు చేస్తున్నవారు తర్వాత మోసపోతున్నారు. ఇంటి నిర్మాణ సమయంలో అనుమతుల్లేక పన్నుల రూపంలో రూ.లక్షల్లో జరిమానా కట్టాల్సి వస్తుంది.

వేములవాడ పురపాలికలో 22 అక్రమ లేఅవుట్లను గుర్తించి హద్దురాళ్లను తొలగించారు. వీటిలో రిజిస్ట్రేషన్లు చేయవద్దని టౌన్ ప్లానింగ్ అధికారులు సబ్ రిజిస్ట్రార్‌కు లేఖ కూడా రాశారు. దీనిపై పట్టణంలోని రియల్ వ్యాపారులు, ప్రజాప్రతినిధులు ఏకమై రిజిస్ట్రేషన్లు చేయాలని సబ్ రిజిస్ట్రార్‌పై ఒత్తిడి తీసుకొచ్చారు. దీంతో ఆయన కొన్ని రోజులు సెలవుపై వెళ్లారు. వారం పది రోజులు స్తబ్దతగా ఉన్నా.. తర్వాత నుంచి యథావిధిగా కొనసాగుతున్నాయి. సిరిసిల్ల పురపాలికలోని విలీన గ్రామాలు, తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావుపల్లె, లక్ష్మీపూర్, ఇందిరానగర్, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు గొల్లపల్లి, పదిర గ్రామాలు, కోనరావుపేట మండలం కేంద్రంతోపాటు కొలనూరు, సుద్దాల, నిమ్మపల్లిలో ఇటీవల పొలాలను దున్నేసి చదును చేసి ప్లాట్లుగా మారుస్తున్నారు. మండలాల్లో అక్రమ లేఅవుట్లను నియంత్రించాల్సిన ఎంపీవోలు, కార్యదర్శులు వీటిని పట్టించుకోవడం లేదు. ఆయా వెంచర్లలో అధికార పార్టీ నాయకులే భాగస్వాములుగా ఉండటమే ఇందుకు కారణం. వెంచర్లకు అనుమతులు తీసుకోవాలని నోటీసులు జారీ చేస్తే నాయకుల నుంచి ఫోన్లు చేయిస్తూ ఒత్తిడి చేస్తున్నారంటూ అధికారులు తప్పించుకుంటున్నారు. ఆక్రమణల్లో ఖాళీ స్థలాలుజిల్లాలో అనధికార లేఅవుట్ల నుంచి కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు. కొన్ని చోట్ల ప్రభుత్వ భూములు, వాగులు, వంకలు ఆక్రమించి ప్లాట్లగా మార్చారు.

# గుట్టలను తవ్వేస్తున్నారు!

కోరుట్ల : అనుమతులు లేకున్నా గుట్టలను ఇష్టారీతిన తవ్వుతున్నారు. గుట్టల నుంచి మొరం తవ్వి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు పర్యవేక్షణ లోపంతో యథేచ్ఛగా మట్టి తరలింపు చేపడుతున్నారు. రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో ఎవరూ అడ్డుచెప్పడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మైనింగ్, రెవెన్యూ అనుమతులు లేకున్నా తవ్వకాలు చేపడుతున్నారు.

అల్లమయ్యగుట్ట ప్రాంతం

కోరుట్ల పట్టణంలోని అల్లమయ్యగుట్ట సమీపంలో బీసీ కాలనీ, రిక్షాకాలనీ, అయ్యప్ప దేవాలయం నిర్మాణాలు జరిగాయి. ఇటీవల గుట్ట ప్రాంతంలో మున్సిపల్ నర్సరీ పక్కన అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో పాటు ఎలాంటి కేసులు నమోదు చేయలేదు. తిరిగి అదే ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న గుట్టను కాస్తా తవ్వేస్తున్నారు. యంత్రాల సహాయంతో గుట్టను తవ్వి పెద్ద పెద్ద వాహనాల్లో మొరం తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

పేదల ఇళ్లకు పొంచి ఉన్న ప్రమాదం

గుట్టకు అనుకుని ప్రభుత్వం పేదలకు ఇచ్చిన స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయి. రిక్షా కాలనీ ఇందిరమ్మ ఇళ్ల పక్కనే గుట్టను తవ్వేస్తుండటంతో పేదల ఇళ్లకు ప్రమాదం పొంచి ఉంది. దీంతో



ఇంటి నిర్మాణదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొరం తవ్వకాలు జరపాలంటే ప్రాథమికంగా రెవెన్యూ, అటవీశాఖ నుంచి అనుమతులు పొందాలి. అనంతరం మైనింగ్‌శాఖకు రాయల్టీ చెల్లించిన తర్వాత మాత్రమే తవ్వాల్సి ఉంటుంది. కానీ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడటమే కాకుండా గుట్టలు కనుమరుగవుతున్నాయని, సంరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

అసైన్డు భూముల నుంచి..

కల్లూర్ గ్రామంలో అసైన్డు భూముల్లో నుంచి మొరం తరలిస్తున్నారు. దీంతో పరిసర ప్రాంతాల్లోని పట్టాభూములు కలిగిన వారికి నష్టం వాటిల్లుతుంది. మొరం తరలింపునకు పెద్ద పెద్ద గుంతలు తీయడంతో వ్యవసాయ పనులకు వెళ్లడం ఇబ్బందికరంగా మారింది. కిషన్‌రావు పల్లె, అయిలాపూర్ గ్రామాల్లో ఇష్టారీతిన మొరం తరలిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ కిషన్‌ను వివరణ కోరంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. మట్టి తవ్వకాలకు అనుమతులు లేనట్లయితే నిబంధనల ప్రకారం ముందుకెళ్తామన్నారు.

# పొంతన లేని నల్లా బిల్లులు

కరీంనగర్ : కరీంనగర్ నగరపాలక సంస్థతో పాటు మున్సిపాలిటీల పరిధిలో అక్రమ నల్లా కనెక్షన్లు అరికట్టి ఆదాయం పెంచుకోవడంతో పాటు ఇంటి దగ్గరి నుంచి ఆస్తి పన్ను తరహాలో నల్లా బిల్లు చెల్లించేలా కుళాయిలను ఆన్‌లైన్ చేశారు. నాలుగేళ్ల కిందట ఆయా పురపాలికలతో పాటు నగరపాలక సంస్థ పరిధిలో కూడా ఆన్‌లైన్ చేశారు. ఆ సమయంలో ఇంటి నంబర్లు, నల్లా కనెక్షన్ల వివరాలను మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. అప్పటికి ప్రతీ సంవత్సరం బిల్లు చెల్లించే వారి సమాచారం మాత్రం పక్కాగా నిక్షిప్తం చేశారు. పాత బకాయిలు, పుస్తకాల్లో ఉండి కార్యాలయ రికార్డుల్లో లేని పేర్లను మాత్రం ఇందులో చేర్చడానికి కుదరకపోవడంతో వదిలేశారు. రెండేళ్లుగా బకాయిదారులు నల్లా బిల్లు చెల్లించేందుకు వస్తుండటంతో అసలు విషయాలు తెలిసి కార్యాలయం చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడింది.

ఆన్‌లైన్‌లో భారీ మొత్తం..గతంలో నల్లా బిల్లు చెల్లించిన తర్వాత పాస్‌పుస్తకంలో రాసి, రసీదు ఇచ్చే వారు. కొంతకాలంగా కొత్త కనెక్షన్లకు ప్రొసీడింగ్ మాత్రమే ఇస్తున్నారు. నల్లా బిల్లు చెల్లిస్తే రసీదు ఇస్తున్నారు. ఇంటి నంబర్ల ఆధారంగా ఆన్‌లైన్‌లో బిల్లు చెల్లించడానికి ఆసక్తి చూపిస్తే పాత బకాయిలు చూపిస్తున్నాయి. దీనిని సరి చూసుకోవడానికి కార్యాలయానికి వస్తుండగా రికార్డుల ప్రకారం సవ్యంగానే ఉంటుంది. ఆన్‌లైన్‌లో మాత్రం భారీ మొత్తాన్ని చూపిస్తున్నాయి. ఇలా ఒకటి రెండు కాదు.. సుమారు ఐదారు వేల నల్లా కనెక్షన్లు ఉన్నట్లు సమాచారం. అదేవిధంగా ఇతర సాంకేతిక కారణాలతో మరో నాలుగు వేలు ఉంటాయని అంటున్నారు.

పట్టింపు కరవుఆన్‌లైన్‌లో నమోదు కానివి, తప్పుడు నమోదైన బిల్లులు, మార్పులు, చేర్పులు చేయాలంటే రాష్ట్రస్థాయి అనుమతులు ఇస్తే తప్ప పరిష్కారం అయ్యేలా కనిపించడం లేదు. దీనికి వినియోగదారులకు సంబంధించిన ప్రతినెలా బిల్లులు నమోదు చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ నమోదు చేసిన ముగ్గురు అధికారులు, ఉద్యోగులు ఒక చోట ఉండాలి. ఓటీపీలు వస్తే అప్పటికప్పుడే నమోదు చేయాలి. పైగా లావాదేవిలకు సంబం ధించిన అంశం కావడం, ఆడిట్‌లో లేనిపోని చిక్కులు వచ్చేలా ఉండటంతో అధికారులు సైతం ఈ అంశాన్ని ముట్టనట్లుగా ఉంటున్నారు.ముకరంపురకు చెందిన ఓ ఇంటి యజమానికి ఒక్కటే ఇంటి నంబర్‌పై రెండు నల్లా కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో ఆన్‌లైన్‌లో ఒక్కటే చూపుతుండగా.. మరో కనెక్షన్ కూడా బకాయి ఉంది. చెల్లించేందుకు ముందుకు రావడంతో రెండింటి బకాయిలు చెల్లించాలని పేర్కొనడంతో ఆన్‌లైన్‌లో మార్చేందుకు ఐదు నెలల కిందట దరఖాస్తు చేశారు. ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. కిసాన్‌నగర్‌కు చెందిన ఓ ఇంటి యజమాని తన వాణిజ్య అవసరాలకు వినియోగించే భవనానికి నాలుగేళ్ల కిందట నివాసిత నల్లా కనెక్షన్ నుంచి వాణిజ్య అవసరాలకు వాడుకునేలా దరఖాస్తు చేసి ఆ మొత్తానికి డిపాజిట్ చెల్లించారు. ప్రతినెలా నల్లా బిల్లును కట్టేందుకు కార్యాలయానికి వెళ్లి ఆరా తీయగా ఇప్పటికి నివాసిత విభాగంలో ఉంది. పెద్ద మొత్తంలో డిపాజిట్ చేయగా ఎందుకు వాణిజ్య కేటగిరీ కింద మార్చలేదని పేర్కొంటే ఆన్‌లైన్‌లో మారాల్సి ఉందని ఆ విభాగం సిబ్బంది చెప్పి వివరాలు తీసుకున్నారు. నెలలు గడుస్తుండగా అదీ కొలిక్కి రాకపోవడంతో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

పరిష్కరించేది ఎప్పుడో?ఆన్‌లైన్‌లో వచ్చిన ఇబ్బందులు తొలగించాలని పలువురు ఇంటి యజమానులు నీటి విభాగానికి వచ్చి కోరుతుండగా వారి నుంచి వివరాలను తీసుకుంటున్నారు.

# బదిలీల అసలు అంకం మొదలు!



కరీంనగర్ : ఉపాధ్యాయుల బదిలీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియ మంగళవారంతో ముగిసింది.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 7,796 మంది స్థానచలనం కోసం అర్జీని పెట్టుకున్నారు. దీంతో ఇక పరిశీలన అంకం నాలుగు జిల్లాల పరిధిలో మొదలవనుంది. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు పచ్చజెండా ఊపుతూ గత హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే ప్రభుత్వం ఈ దిశగా కార్యాచరణను వేగిరం చేసింది. సెప్టెంబరు 1వ తేదీ నాటికి నిర్ణీత సర్వీసు వ్యవధిని నిర్ణయిస్తూ ఆదేశాలు వెలువరిచింది. దీంతో 3వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల దాఖలుకు అవకాశం ఇచ్చారు. కొత్తగా కొందరు ఉత్సాహాన్ని చూపించగా.. గత జనవరిలో పెట్టుకున్న దరఖాస్తును ఇంకొంతమంది సవరించుకున్నారు. గతంలో బదిలీకి అవకాశం వచ్చినా తరువాత ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో అప్పటి అర్జీని కొందరు సవరించుకోగా.. ఇంకొందరు గత వివరాల ఆధారంగానే ఈసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు.

సజావుగా జరిగితే మేలు..

ఒకేచోట అయిదేళ్లు పనిచేసిన హెచ్ఎంలతోపాటు ఎనిమిదేళ్లు కొలువు దీరిన ఉపాధ్యాయులు అధికంగానే ఉన్నారు. ఈసారి జరిగే బదిలీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరగాలని అందరు కోరుకుంటున్నారు. గతంలో జరిగిన బదిలీ వ్యవహారాల్లో తప్పిదాలు జరగడంతో పాటు పలు రకాల అభియోగాల్ని విద్యాశాఖలోని ఉన్నతాధికారులు ఎదుర్కోవాల్సి వచ్చింది. గత అనుభవాల దృష్ట్యా పొరపాట్లకు తావులేకుండా ఈ వ్యవహారాన్ని ముగించాలని గురువులంతా భావిస్తున్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించే పనిలో అధికారులున్నారు. ఈ నెల 8, 9 తేదీల్లో ప్రాథమిక సీనియారిటీ జాబితాను విడుదల చేసి ఎక్కడైనా అభ్యంతరాలుంటే స్వీకరిస్తారు. తుది సీనియారిటీ జాబితాను 12, 13 తేదీల్లో ప్రకటిస్తారు. 15వ తేదీన ప్రధానోపాధ్యాయుల స్థానచలనాలపై దృష్టి పెడతారు. 17 నుంచి 19వ తేదీ వరకు స్కూల్ అసిస్టెంట్ల బదిలీలుంటాయి. 26 నుంచి 28వ తేదీ వరకు ఎస్‌జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతిని అందిస్తారు. ఇది ముగిసిన తరువాత ఎస్జీటీలకు వారు కోరుకున్న స్థానంలో బదిలీ కోసం వెబ్ ఆప్షన్లు ఆన్‌లైన్‌లో పెట్టుకునే వెసులుబాటు ఈ నెల 29వ తేదీ నుంచి అక్టోబరు 1వరకు అవకాశం ఉంటుంది. వచ్చిన అర్జీల ఆధారంగా అక్టోబరు 3వ తేదీన ఎస్జీటీలకు పోస్టింగ్‌లు ఇస్తారు. ఇక ఎక్కడైనా ఇబ్బంది తలెత్తినా పలు అభ్యంతరాల కోసం అక్టోబరు 5-19వ తేదీ వరకు గడువునిస్తారు.

# రికార్డు స్థాయిలో వరి సాగు



జగిత్యాల : జిల్లాలో ఈ సీజన్‌లోనూ రికార్డు స్థాయిలో వరిపైరు సాగులోకి వచ్చింది. వ్యవసాయ అధికారులు చేపట్టిన వానాకాలం పంట విస్తీర్ణం గుర్తింపు సర్వే(క్రాప్ బుకింగ్) ముగియగా రాష్ట్రంలోని జిల్లాల పరంగా జగిత్యాల జిల్లా వరిసాగులో అయిదో స్థానంలో నిలిచిందని డీఏవో సురేశ్‌కుమార్ తెలిపారు. జిల్లాలో సాధారణం కన్నా 40 శాతం అధికవర్షం కురియగా తొలిదశలోని పత్తి, సోయా, మక్క తదితర ఆరుతడి పంటలను కోల్పోయిన చాలామంది రైతులు ఆరుతడి పంటలను తీసివేసి మళ్లీ వరినాట్లు వేశారు. వర్షాలకు తోడుగా ఆయకట్టు ప్రాంతానికి శ్రీరామసాగర్ కాలువనీరు రావటం, వరదకాలువలో నిండుగా నీటిని నిలువ చేయటం, భూగర్భ జలమట్టం కనిష్ఠస్థాయిలో ఉండటంతో ఈ నెల మొదటి వారం వరకు కూడా వరినాట్లు వేశారు. పరిస్థితులు అనుకూలించటంతో అన్ని పంటల విస్తీర్ణం నిరుటి వానాకాలంతో సమానంగా గరిష్ఠానికి చేరటం కర్షకులకు సంతృప్తికరంగా మారింది.

అనుకూలం...ప్రతికూలం

జులైలో భారీ వర్షాలతో జిల్లాలో పెద్దఎత్తున పంటలకు నష్టం వాటిల్లగా తదుపరి ఆగస్టులో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. మళ్లీ గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో పంటల్లో పరిస్థితులు క్రమంగా మారుతున్నాయి.

గరిష్ఠ విస్తీర్ణంలో వరిపంటను సాగుచేయగా వర్షాలతో పైరు ఏపుగా పెరిగి పచ్చదనం సంతరించుకుంటోంది. ఇదే తరుణంలో ఉక్కపోత, చలి, గాలిలోతేమ, ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు తదితర పరిస్థితులతో ఉల్లికోడు, కంకినల్లి, మొగిపురుగు, బ్యాక్టీరియా ఎండాకుతెగులు, అగ్గితెగులు తదితరాలు పైరును ఆశిస్తున్నాయి.

నల్లరేగడి నేలల్లో వేసిన పత్తిలో వర్షాలతో కలుపు సమస్య పెరగగా నీటినిల్వతో తెగుళ్ల తీవ్రమవుతున్నాయి. ఎర్రనేలల్లో వేసిన పత్తిమాత్రం సమృద్ధి వర్షాలతో ఏపుగా పెరుగుతోంది. పైరుపై తేడాలను గమనిస్తే అధికారులు లేదా శాస్త్రవేత్తలతో నిర్ధారించుకుని సస్యరక్షణ చర్యలను చేపట్టాల్సిఉంటుంది.

జిల్లాలో మరో ప్రధాన పంట పసుపు తోటల్లో నీటినిల్వతో దుంపకుళు, దుంపఈగ సమస్యలు తలెత్తుతుండగా గాలిలో తేమతో మర్రాకు, ఆకుమచ్చ తెగుళ్ల తీవ్రత పెరుగుతోంది. రైతులందరూ మక్కలో పసుపును మిశ్రమ పంటగా సాగుచేస్తుండగా మక్కను తీసిన తరువాత పసుపులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

పండ్లతోటల్లో ప్రధానమైన మామిడి అధికంగా సాగులో ఉండగా సమృద్ధి వర్షాలు చెట్లకు ఉపయుక్తంగా మారాయి. చెట్ల మొదళ్లవద్ద వర్షపునీరు నిల్వకుండా చూడాలి, వందూరు నేలల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. తోటల్లో చెట్లమధ్యన కలుపులేకుండా దున్నటం, వర్షాల విరామంలో సేంద్రియ, రసాయన ఎరువులు వేయవచ్చు.

ఇటీవలు పలువురు రైతులు నూతనంగా చెరకు, ఆయిల్‌పామ్‌ను పెద్దఎత్తున నాటుతున్నారు. పెసర, మినుము, సోయాబీన్ తదితర పంటలు ప్రస్తుతం చివరి దశకు చేరగా సెప్టెంబరు నుంచి ముందస్తు యాసంగికి అవకాశముండగా ప్రస్తుత వర్షాలను ఆసరాగా చేసుకుని ఖాళీనేలలను దుక్కిచేసి పల్లి, జొన్న, నువ్వులు తదితర కొన్నిరకాల పంటల సాగును చేపట్టవచ్చు.

# బోధించేవారేరీ..!



నల్గొండ : నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందించే లక్ష్యంతో నల్గొండ పరిధిలోని అన్నెపర్తి వద్ద 2007లో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారు. స్థాపించిన నాటినుంచి అభివృద్ధి పనులకు నిధులతో పాటు పాఠాలు బోధించేందుకు అధ్యాపకుల కొరత వేధిస్తోంది. 2013లో వర్సిటీలో అధ్యాపక పోస్టుల భర్తీ చేపట్టారు. అప్పటి నుంచి దాదాపు పదేళ్ల పాటు వర్సిటీలో ఒక్క పోస్టు భర్తీ చేయలేదు. దీంతో వర్సిటీలో విద్యనభ్యసించే 18 కోర్సులకు చెందిన రెండు వేల మంది విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

విద్యార్థుల చదువుపై ప్రభావం

వర్సిటీలోని విద్యార్థులకు బోధన విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్సిటీలో సగం మేర రెగ్యులర్ అధ్యాపకులు లేకపోవడంతో ఆయా కోర్సుల్లో కాంట్రాక్ట్ అధ్యాపకులే పాఠాలు బోధిస్తున్నారు. రెగ్యులర్ వారైతే వారు పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హత సాధించిన వారై పాఠాలు క్షుణ్ణంగా బోధిస్తారని, కాంట్రాక్ట్ వారైతే ఆ స్థాయిలో బోధన ఉండదని విద్యార్థుల అభిప్రాయం. విద్యార్థులు ఉన్నత పరిశోధనలు చేపట్టేందుకు ఉత్తమ అధ్యాపకులు అవసరం. విద్యార్థులు మొండిగా చదివి మార్కులు తెచ్చుకుంటున్నా..పరిశోధనల్లో వెనుకబడే ఉంటున్నారు. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు వర్సిటీ ఉన్నతాధికారులు సైతం అన్ని రకాల చర్యలు చేపడుతున్నారు.

వర్సిటీలో ఖాళీగా సగం పోస్టులు

మొత్తం 70 పోస్టులకు ఇప్పటి వరకు 35 పోస్టులే భర్తీ చేశారు. 10 ప్రొఫెసర్ పోస్టులకు 10 ఖాళీలు, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు 21కి 6 భర్తీ 15 ఖాళీలు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 39కి 10 ఖాళీలున్నాయి. భర్తీ చేసిన నియామకాలన్నీ 2013లోనే జరిగాయి. విద్యార్థులకు ఇబ్బందులు కలిగించకుండా ఆయా కోర్సుల్లో 48 కాంట్రాక్ట్ అధ్యాపకులను నియమించి విద్యా బోధన కొనసాగిస్తున్నారు.

మొత్తం పోస్టులు భర్తీ చేయాలి

దయాకర్, ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ ఐదు సంవత్సరాల కోర్సు విద్యార్థి

వర్సిటీలో ఏ కోర్సులో చూసినా రెగ్యులర్ అధ్యాపకులు పాఠాలు బోధించేది తక్కువ శాతమే. శాశ్వత అధ్యాపకులు లేని కారణంగా విద్యార్థుల్లో ప్రయోగ పరిజ్ఞానం, విషయ పరిజ్ఞానం కొరవడుతోంది. ఇక్కడ నాణ్యమైన విద్య అందుకోని విద్యార్థులు ఉద్యోగాల వేటలో వెనకడుగు వేస్తున్నారు. వర్సిటీలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలి.

త్వరలో భర్తీ అయ్యే అవకాశం

ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, ఎంజీయూ వీసీ

వర్సిటీల్లో పోస్టుల భర్తీకి గతంలోనే ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నియామకాలకు సంబంధించిన ప్రక్రియ వివిధ కారణాలతో ఆగిపోయింది. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో ఖాళీ పోస్టుల భర్తీకి సంబంధించి గతంలోనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం. వర్సిటీలో విద్యార్థుల విద్యాబోధనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాం. ఈ ఏడాది అతి త్వరలో వర్సిటీల్లో ప్రభుత్వం ఖాళీ పోస్టుల భర్తీ చేయనున్నట్లు సమాచారం.

# ఒక యూనిట్.. జేబు ఖాళీ చేస్తుంది!

జగిత్యాల : టీవీ ఆన్‌లోనే ఉంచి ఇంట్లో పనులు చేస్తుంటారు.. ఫ్యాన్, లైట్ వేసి మరిచిపోయి పట్టించుకోరు... బెడ్‌రూం లో ఏసీ ఆన్‌లోనే ఉంటుంది.. ఇలాంటి చిన్నపాటి నిర్లక్ష్యం జేబును ఖాళీ చేస్తుందనే విషయాన్ని మరిచిపోకూడదని విద్యుత్తు అధికారులు సూచిస్తున్నారు. ఇందులో ఒక యూనిట్ దాటితే బిల్లుల్లో రూ.వందల్లో తేడా వస్తుంది. విద్యుత్తు పొదుపుగా వాడుకుంటే రూ.200 నుంచి రూ.300లోపే చెల్లించే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరే ఉంటే ఒక ఫ్యాన్, రెండు లైట్లు, టీవీ వినియోగిస్తూ 50 యూనిట్ల లోపు వాడుకుంటే యూనిట్ ఛార్జీ రూ.1.95తో రూ.100 వరకు బిల్లు వచ్చే అవకాశం ఉంది. ఇందులో అదనపు ఛార్జీలు కొద్దిమొత్తంలో కలుస్తాయి.100 లోపు యూనిట్లకు రూ.3.10 కాగా 100 యూనిట్లు దాటితే రూ.3.40కి లెక్కిస్తారు. అంటే 0 నుంచి 100కుపైన యూనిట్లకు మొత్తం రూ.3.40 గానే లెక్కిస్తారు. మధ్యతరగతి కుటుంబం 190 యూనిట్లు వాడితే రూ.640 బిల్లు వచ్చే అవకాశం ఉంది. ఇందులో అదనపు ఛార్జీలు అదనంగా కలుస్తాయి.

101 యూనిట్ల నుంచి 200 యూనిట్ల వరకు 0 నుంచి 200 వరకు ఒకే స్లాబ్‌లో రూ.4.80గా లెక్కిస్తారు. అదే 200 యూనిట్లు దాటి ఒక యూనిట్ పెరిగిన రూ.5.10న లెక్కిస్తారు.

201 నుంచి 300 వరకు రూ.7.70, 301 నుంచి 400 వరకు రూ.9.00గా లెక్కిస్తారు. 401 నుంచి 800 వరకు రూ.9.50గా లెక్కిస్తారు. 800కుపైగా ఎన్ని యూనిట్లు కాలిన రూ.10గా లెక్కిస్తారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు బిల్లుల్లో అవగాహన లేక పొదుపు పాటించక జేబుకు చిల్లు పడుతోంది. 100 యూనిట్ల లోపు వాడే వారి సంఖ్య 20 శాతం మేర ఉండగా 200 నుంచి 250 యూనిట్లు వాడే వారి సంఖ్య 50 శాతానికి పైగా ఉంది. 250 యూనిట్లలోపు వారు పొదుపు పాటిస్తే ప్రతి నెల రూ.200 నుంచి రూ.300 వరకు తేడా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. 100 యూనిట్లలోపు వాడే వారు 110, 120 యూనిట్లు వాడగా స్లాబ్ రేట్ మారిపోయి అదనపు భారం పడుతోంది. 100 యూనిట్లలోపు రూ.3.10గా 100 యూనిట్లు దాటితే రూ.3.40గా లెక్కిస్తారు.

జగిత్యాల పట్టణానికి చెందిన రాజేందర్‌ది నిరుపేద కుటుంబం. ప్రతి



నెల 120 యూనిట్ల విద్యుత్తు వినియోగిస్తుండగా రూ.400కు పైగా బిల్లు వస్తుంది. పొదుపు చేసి 100 యూనిట్ల లోపు వినియోగిస్తే మొదటి స్లాబ్‌లో రూ.300 లోపు బిల్లు వస్తుంది. 20 యూనిట్లు పొదుపు చేస్తే రూ.100 బిల్లు తగ్గించుకోవచ్చు.

జగిత్యాల పట్టణానికి మల్లేశం ఇంట్లో టీవీ, ఫ్రిజ్, గ్రైండర్, బోరు మోటారు, ఫ్యాను ఉండగా 220 నుంచి 230 యూనిట్ల విద్యుత్తు వినియోగిస్తున్నారు. దీనికి స్లాబ్ రేట్ ప్రకారం యూనిట్ రూ.5.10గా లెక్కిస్తారు. అదే 200 లోపు యూనిట్లు వాడితే రూ.3.40గా లెక్కిస్తారు. అంటే 20 నుంచి 30 యూనిట్లు పొదుపు చేస్తే బిల్లు తగ్గించుకోవచ్చు. రూ.1200 నుంచి రూ.1250 వచ్చే బిల్లు 200 యూనిట్ల లోపు వాడితే రూ.900 లోపు వచ్చే అవకాశం ఉంది.

పొదుపు సూచనలు..

ఎల్ఈడీ బల్బులే వాడాలి. అదికూడా 10 వాట్స్‌లోపు ఉంటే మేలు అవసరం మేరకే టీవీ, ఫ్యాన్లు, లైట్లు వాడుకోవాలి.

ఐఎస్ఐ కంపెనీ ఫ్యాన్లు, కూలర్లు, బోరు మోటారు, గ్రైండర్ వాడాలి. ఏసీ 20 నుంచి 30 డిగ్రీల ఉష్ణోగ్రతలో వాడుకుంటే బిల్లు తక్కువ వచ్చే అవకాశం ఉంది. అది కూడా 3 స్టార్, 5 స్టార్ ఉన్న ఏసీలు, ఫ్రిజ్‌లు కొనుగోలు చేయాలి.

# ఇంతి మేలెంచి.. ప్రణాళికలు రచించి

మిర్యాలగూడ : గ్రామీణ ప్రాంతాల మహిళాభివృద్ధికి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తోంది. ఆశించిన మేర ఫలితాలు రావట్లేదని గుర్తించి 'విజన్ బిల్డింగ్' పేరుతో ఏడాది క్రితం చేపట్టిన కార్యక్రమం ప్రస్తుతం కార్యరూపం దాల్చనుంది. మొదటి దశలో ఎంపిక చేసిన మండలాలతో పాటు అదనంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 11 మండలాలు ఎంపిక చేసి సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నారు. ప్రణాళికలు సిద్ధం చేసి వారిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఇప్పటి వరకు పొదుపు చేయటం, రుణాలు తీసుకొని వాటిని ఇంటి అవసరాలకు వినియోగించుకోవటం వరకే దృష్టి సారించేవారు. దీనివల్ల ఆశించిన మేరలో అభివృద్ధి జరగడం లేదని అధికారులు గుర్తించారు.

గ్రామాల్లో మహిళలకు అభివృద్ధి గురించి వివరించి వారి అభిరుచులకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసేలా సన్నాహాలు చేస్తున్నారు.

సామాజికంగా, ఆర్థికంగా, ఆరోగ్యం, విద్య, జీవనోపాదులు, సాంకేతికంగా అభివృద్ధి చెందేలా అధికారులు దిశా నిర్దేశం చేయనున్నారు.

ప్రతినెల సగటున ఒక్కో మహిళ రూ.15 నుంచి రూ.20వేల వరకు ఆదాయం పొందేలా చూడాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో పరిస్థితి..

నల్గొండ జిల్లాలో మొదటి దశలో మిర్యాలగూడ, కొండమల్లేపల్లి, అనుముల, మాడుగులపల్లి మండలాలు రెండో విడత వేములపల్లి, దేవరకొండ, చిట్యాల, కేతేపల్లి మండలాలు ఎంపిక చేశారు. సూర్యాపేట జిల్లాలో మొదటి విడత తుంగతుర్తి, గరిడేపల్లి, నేరేడుచర్ల, మేళ్లచెరువు మండలాలు, రెండో విడత చిలుకూరు, హుజూర్‌నగర్, ఆత్మకూర్(ఎస్), పెన్‌పహాడ్‌లను ఎంపిక చేశారు. యాదాద్రి జిల్లాలో మొదటగా పోచంపల్లి, భువనగిరి, బీబీనగర్ మండలాలు, రెండో విడతలో చౌటుప్పల్, రామన్నపేట, తుర్కపల్లి మండలాలు ఎంపిక చేశారు.

మహిళల సమగ్ర అభివృద్ధికి వ్యూహం

కాళిందిని, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, నల్గొండ

ఎంపిక చేసిన మండలాల్లోని అన్నిగ్రామాల్లో 'విజన్ బిల్డింగ్' పేరుతో కార్యక్రమం చేపడుతున్నాం. నూతనంగా ఎంపికైన మండలాల్లో త్వరలో సిబ్బంది మహిళలతో సమావేశాలు నిర్వహించి అక్కడి పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తారు. తదనంతరం లక్ష్యం చేరేలా కార్యాచరణ చేపట్టి ప్రోత్సహిస్తాం.

# భూముల సమగ్ర సర్వే ఎప్పుడో..?

నల్గొండ : కట్టంగూరు మండలం ముత్యాలమ్మగూడానికి చెందిన రైతుకు 30 గుంటల భూమి కాల్వ పక్కన ఉండగా.. కాల క్రమంలో ఆ కాలువ ఆక్రమణకు గురయింది. చాలా ఏళ్ల నుంచి ఆ భూమిని సాగు చేయకపోవడంతో పక్కన ఉన్న వారు ఆ రైతుకు చెందిన భూమిని ఆక్రమించారు. తన హద్దులు తేల్చాలని సర్వేయరును రైతు ఆశ్రయించగా..దస్త్రాల్లో కాల్వ పక్కన భూమి అని ఉండగా.. క్షేత్రస్థాయిలో కాల్వ లేకపోవడంతో సర్వేయర్లు సైతం సదరు రైతుకు భూ సరిహద్దులు సరిగ్గా చూపించలేని పరిస్థితి ఏర్పడింది. దాదాపు పదేళ్లుగా తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదు.దేవరకొండ మండలం కొండభీమనపల్లిలో కొత్తగా నిర్మించిన బ్రిడ్జి పక్కన ఉన్న సర్వే నంబరు 217, 218లో గల వ్యవసాయ భూమి వివాదాస్పదంగా మారింది. రెవెన్యూ యంత్రాంగం తప్పిదాల కారణంగా క్షేత్రస్థాయిలో, పత్రాలపై వివరాలు వేర్వేరుగా ఉండటంతో.. దస్త్రాల్లో మార్పులు చేయడంతో పాటూ తమ భూమిని సమగ్రంగా సర్వే చేసి హద్దులు చూయించాలని మంతాపురం అశోక్ అనే రైతు 2013 నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. సర్వేకు దరఖాస్తు చేసినా స్థానిక సర్వేయర్లు మాత్రం క్షేత్రస్థాయిలోకి వచ్చి హద్దులు చూయించకుండానే వెళ్తున్నారని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తమ 10 గుంటల భూమిని కబ్జా చేశారని, కలెక్టరు, ఎస్పీ, అధికారులందరినీ కలిసినా స్థానిక అధికారులు మాత్రం సహకరించడం లేదని రైతు వాపోయారు. అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకుడొకరు నియోజకవర్గ ప్రజాప్రతినిధి పేరు చెప్పి బాధిత రైతును బెదిరింపులకు



దిగుతున్నట్లు సమాచారం. రాష్ట్రంలో భూముల సమగ్ర సర్వే నిర్వహించకపోవడంతో క్షేత్రస్థాయిలో సరిహద్దు వివాదాలు పెరుగుతున్నాయి. ఇప్పటికీ 1936లో నిజాం కాలంలో చేసిన భూ సర్వే ఆధారంగానే భూ దస్త్రాల లావాదేవీలు జరుగుతున్నాయి. 2017లో భూ దస్త్రాలను నవీకరించిన ప్రభుత్వం ధరణిని అందుబాటులోకి తీసుకొచ్చింది. భూ విస్తీర్ణాల్లో పలు ఫిర్యాదులు రావడంతో భూముల సమగ్ర సర్వేనే వివాదాలకు శాశ్వత పరిష్కారమని భావించిన సర్కారు భూములను సైతం డిజిటల్ సమగ్ర సర్వేను చేపడుతామని ప్రకటించింది. అయితే అది ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. దీంతో చాలా మంది రైతుల భూ విస్తీర్ణాలు దస్త్రాలకు అనుగుణంగా లేకపోవడంతో రైతులు తహసీల్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

సుమారు 90 ఏళ్ల క్రితం రాష్ట్రంలో భూముల సర్వే చేపట్టగా.. నాటి సర్వే దస్త్రాల్లో ఫలాన కొండ పక్కన, కాల్వపైన రైతు భూమి అని మొదలుపెట్టి సదరు రైతు హద్దులు సూచించేవారు. చాలా ప్రాంతాల్లో ఇప్పుడు కొండలు కరిగిపోయాయి. వాగులు, వంకలు ఆక్రమణకు గురయ్యాయి. కాలంతో పాటూ భూ యజమానులు మారడంతో భౌగోళికంగా రైతుల పొలాల హద్దులు కూడా మారిపోయాయి. మరోవైపు క్రయవిక్రయాలు, భాగ పంపకాలతో భూమి చాలా మంది యజమానుల చేతుల్లోకి వెళ్లడంతో అప్పట్లో చేసిన భూ సర్వే నెంబర్ల పక్కన బై నెంబర్లు (ఉప సంఖ్యలు) చేరాయి. దస్త్రాల్లో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయి మధ్య తేడాలొచ్చాయి. దీంతో ఆయకట్టు ప్రాంతాలతో పాటూ కృష్ణ పట్టి ప్రాంతాలైన దేవరకొండ, నాగర్జునసా గర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో తరుచూ రైతుల మధ్య సరిహద్దు వివాదాలు చోటుచేసుకుంటున్నాయి.

ఆయా ప్రాంతాల్లో పోలీసు స్టేషన్లకు వచ్చే ఎక్కువ సమస్యల్లో భూ వివాదాలే ఎక్కువగా ఉంటున్నాయని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. ప్రభుత్వ, అసైన్డ్, పట్టా భూములు, గ్రామాల మధ్య వివాదాలకు సమగ్ర సర్వేతోనే పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే ధరణి పోర్టల్ ద్వారా భూ పరిపాలన అంతా డిజిటల్ రూపంలోకి రావడంతో భూములను సైతం అత్యాధునిక సాంకేతిక యంత్రాల ద్వారా డిజిటల్ సర్వే చేసి సర్వే నెంబర్ల వారీగా భూముల హద్దులను గుర్తించి వివాదాలు లేకుండా భూ దస్త్రాలను అందించాలని రైతులు కోరుతున్నారు.

## శిశువులకు రక్షణ ఏదీ...?

దేవరకొండ: నవజాత శిశువులకు దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో రక్షణ కరవైనట్లు కనిపిస్తోంది. స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్‌లో ఏడాదిగా మరమ్మతు పనులు చేపడుతుండడంతో అప్పుడే పుట్టిన శిశువులకు ఇక్కట్లు తప్పడం లేదు. నెలల కొద్దీ మరమ్మతులు చేపట్టడంతోనే ఈ పరిస్థితి నెలకొంది. పుట్టుకతో పలు రుగ్మతలతో జన్మించే శిశువుల కోసం దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో ఆరేళ్ల క్రితం నవజాత శిశుకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పుడే పుట్టిన శిశువులకు పచ్చకామెర్లు, ఆక్సిజన్, హార్ట్‌బీట్, పల్స్ వంటి వాటిని తెలుసుకోవడానికి వీటిలో పది ఇంక్యుబేటర్లను నెలకొల్పారు. ఆసుపత్రిలో ఉన్న నలుగురు వైద్యులు వీటిని పర్యవేక్షించాల్సి ఉంది. కాగా ఏడాదిగా వీటిని మరమ్మతు పేరుతో సంబంధిత గుత్తేదారు కాలం గడుపుతుండడంతో జిల్లాలో ప్రసవాల్లో ఏ-గ్రేడ్ స్థానంలో ఉన్న దేవరకొండ ఆసుపత్రిలో పుట్టిన శిశువులకు అవస్థలు తప్పడం లేదు. ప్రభుత్వం మాతాశిశు మరణాలు తగ్గించేందుకు మెరుగైన వైద్యం కోసం అనేక చర్యలు చేపడుతున్నప్పటికీ అవి క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడంతో పలు విమర్శలు వస్తున్నాయి. శిశువులకు సంబంధించిన ఇంక్యుబేటర్లను, వార్మర్లను ఎక్కడబడితే అక్కడ వదిలేశారు. దీంతో చిన్నారుల పరిస్థితి ఆగమాగంగా మారింది.

గుత్తేదారుకు సూచించాంమాతృనాయక్, డీసీహెచ్, నల్గొండ

నవజాత శిశుకేంద్రంలో పనులు వేగవంతం చేయాలని గుత్తేదారుకు సూచించాం. పసి ప్రాణాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం. దేవరకొండ ఏరియా ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం.

# ఆరంభ శూరత్వం.. అరకొర పోషకం



కరీంనగర్ : భావి పౌరులకు పోషకాహారం అందించాలన్న లక్ష్యంతో సర్కారు బడుల విద్యార్థులకు రాగి జావ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రస్తుత విద్యాసంవత్సరం ఆరంభంలో కార్యక్రమాన్ని ప్రారంభించింది. అయితే చాలా చోట్ల ఆరంభ శూరత్వంగా మారి రాగిజావ పంపిణీ పడకేసింది. ప్రతి రోజూ ఉదయం విద్యార్థులకు రాగి జావ అందజేసేందుకు శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు స్వచ్ఛందంగా ముందుకొచ్చింది. సంస్థ సౌజన్యంతో రాష్ట్రవ్యాప్తంగా 'ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత ఉదయపు పోషకాహార పానీయ సేవ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విడతల వారీగా రాగిజావ అందించినప్పటికీ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు వేతనం అందక చాలా చోట్ల నిలిపివేశారు. నిర్వహణ బాధ్యతలు మొదట జిల్లా విద్యాధికారికి.. అనంతరం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు.. ఆ తర్వాత మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు అప్పగించారు. పెరిగిన నిత్యావసరాల ధరలతో రాగి జావ అందించలేమని కార్మికులు చేతులెత్తేశారు.

సమృద్ధిగా పోషకాలురాగి జావలో ఐరన్, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రోగనిరోధక శక్తి, జీర్ణ వ్యవస్థలు మెరుగుపడతాయి. శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో ఒక్కో విద్యార్థికి రాగిపిండి 5 గ్రాములు, 4 గ్రాముల బెల్లం చొప్పున జిల్లాలో 34 వేల మంది ప్రభుత్వ విద్యార్థులకు సమకూ రుస్తున్నారు. ఒక రోజు రాగి పిండి బెల్లంతో పానీయం, మరో రోజు రాగి పిండి ఉప్పుతో పానీయం అందించాల్సి ఉంది. వారంలో మూడు రోజులు తప్పనిసరిగా విద్యార్థులకు రాగి జావ అందించాల్సి ఉంటుంది.

రోజు విడిచి రోజు

గౌరవ వేతనం పెంచితేనే రాగిజావ తయారు చేస్తామని మండలంలోని మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు చెబుతున్నారు. ఈ మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో పాఠశాలల్లో రోజు విడిచి రోజు రాగిజావ పోస్తున్నారు. ఈ నెల 2న గంగారం ప్రాథమిక పాఠశాలలో పరిశీలించగా మొత్తం 47 మంది విద్యార్థులకు గాను 40 మందికి రాగి జావ పంపిణీ చేశారు.

రెండు రోజులు మాత్రమే..

ధర్మారం జడ్పీ ఉన్నత పాఠశాలలో రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని జూన్ 20న రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. రెండు రోజులు మాత్రమే అందించగా ఆ తర్వాత నిలిచిపోయింది. స్థానిక ప్రాథమిక పాఠశాలలోనూ ఇదే పరిస్థితి. వారానికి మూడు రోజులు ఇవ్వాల్సి ఉండగా మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు ఎలాంటి ఛార్జీలు ఇవ్వకపోవడంతో పంపిణీకి నిరాకరిస్తున్నారని ఎంఈవో ఛాయాదేవి వివరించారు.

మూలనపడిన ప్యాకెట్లు

మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు కలిపి మొత్తం 24 సర్కారు బడులుండగా విద్యాసంవత్సరం ఆరంభం నుంచి ఇప్పటివరకు రాగిజావ అందించలేదు. దీంతో రాగి పొడి ప్యాకెట్లు మూలనపడ్డాయి. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు తయారు చేయడం లేదని ప్రధానోపాధ్యాయులు అంటున్నారు.

నిలిచిన సరఫరా

ముత్తారం మండలం లక్కారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 70 మంది విద్యార్థులున్నారు. వారంలో మూడు రోజులు రాగిజావ, మూడు రోజులు కోడిగుడ్లు పంపిణీ చేస్తున్నారు. కాగా 20 రోజులుగా రాగిజావ అందడం లేదు. జులైలో పాఠశాలకు రాగిజావ, బెల్లం ప్యాకెట్లు సరఫరా చేశారు. ఆ తర్వాత పంపిణీ చేయకపోవడంతో విద్యార్థులకు అల్పాహారం అందడం లేదు.

తగ్గిన నిల్వలు ఓదెల మండలం గుండ్లపల్లి, పిట్టలఎల్లయ్యపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ అందించారు. గుడ్డు అందించిన రోజు కాకుండా మిగతా రోజుల్లో అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అన్ని పాఠశాలల్లో రాగిజావ అందిస్తున్నట్లు ఈ విషయమై మండల ఇన్‌ఛార్జి విద్యాధికారి ఎ.రాజయ్య పేర్కొన్నారు. కొన్ని చోట్ల తక్కువ నిల్వలున్నట్లు తన దృష్టికి వచ్చిందని చెప్పారు.

ఖర్చులు చెల్లిస్తే తయారు చేస్తాం

ఖనిలో రాగిజావ పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువైనా, భవిష్యత్తులో ఏదైనా అవకాశం ఉంటుందేమోనన్న ఆశతో కూలీ గిట్టుబాటు కాకున్నా మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నాం. జావ తయారీకి వంట గ్యాస్ వినియోగంతో ఖర్చు పెరుగుతోంది. నెలకు రూ.3 వేల చొప్పున గౌరవ వేతనం పెంచుతామన్నా ఇప్పటికీ ఇవ్వడం లేదు. జావ తయారీకి అయ్యే ఖర్చులు ఇవ్వకుంటే మేం ఎలా చేయాలి?

అంజయ్య, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల కమిటీ ప్రతినిధి

పెరిగిన ధరలతో కష్టం

పెరిగిన నిత్యావసరాల సరకుల ధరలతో విద్యార్థులకు రాగి జావ అందించలేకపోతున్నాం. పిల్లల సంఖ్య తక్కువగా ఉన్న చోట అందజేస్తున్నా, అధికంగా ఉన్న చోట పంపిణీ చేయడం కష్టంగా ఉంది.

జ్యోతి, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకురాలు

అందుబాటులో రాగి పొడి

విద్యార్థులకు రాగిజావ పంపిణీ బాధ్యతను మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అందించాం. కొంత మంది నిర్వాహకులు వేతనం సరిపోవడం లేదన్న కారణంతో పంపిణీ చేయడం లేదు. జిల్లాలో పూర్తి స్థాయిలో రాగి పొడి అందుబాటులో ఉంది. కొన్ని చోట్ల ఉపాధ్యాయులు చొరవ తీసుకుని అందిస్తున్నారు.మాధవి, జిల్లా విద్యాధికారిణి

# రక్త వర్గం.. నిర్ధారణ ఆవశ్యం

ఖమ్మం : "ఖమ్మం నగరానికి చెందిన ఓ యువకుడు ఇటీవల ఇంజినీరింగ్ పూర్తి చేసి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పొందారు. కొలువులో చేరేముందు అతడి రక్తం గ్రూపు పేర్కొనాల్సి ఉంది. అప్పటి వరకు పరీక్ష చేయించుకునే అవసరం రాని సదరు యువకుడు డయాగ్నస్టిక్ కేంద్రాలకు పరుగు తీశారు. చిన్న పరీక్షే అయినా రెండుమూడు కేంద్రాలను సంప్రదించాల్సి వచ్చింది.".. ఇదొక్క సందర్భమే కాదు.. విదేశాల్లో చదువులకు వెళ్లాలన్నా, అత్యవసరంలో రక్తదానం చేయాలన్నా ప్రతి ఒక్కరూ తమ రక్త గ్రూపు తెలుసుకోవాల్సిందే. తమ వ్యక్తిగత ప్రధాన వివరాల్లో ఇదొకటిగా చేరింది.

90 శాతం మంది దూరంగానే..

ప్రతి ఒక్కరిలో రక్తం జీవ ఇంధనం. ఇది నాలుగు వర్గాలు. దేహంలో కొరత ఏర్పడితే ప్రాణాపాయం. అంతటి మహత్తరమైన రక్తం గ్రూపును ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. అయినప్పటికీ చాలా మంది తమ బ్లడ్ గ్రూపులను తెలుసుకోవడం కోసం అంతగా ఆసక్తి చూపడం లేదు. అత్యవసర సమయాల్లో తన కుటుంబ సభ్యులు, బంధువులు, ఎవరికైనా రక్తదానం చేయడానికి, అవసరమైతే పొందడానికీ ఎవరికివారు తమ రక్తం గ్రూపును తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా అర్బన్ ప్రాంతాల్లోని నిరక్షరాస్యుల తోపాటు, గ్రామీణ ప్రాంతాల్లోని 90 శాతం మంది ప్రజలకు నేటికీ తమ రక్తమేంటనేది తెలియని పరిస్థితి నెలకొంది.

స్వచ్ఛంద సంస్థల కృషి

ఉమ్మడి జిల్లాలోని పలు స్వచ్ఛంద సంస్థలు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు ఉచితంగా తమ రక్తగ్రూప్‌లను తెలియజేస్తున్నారు. ప్రధానంగా రక్తదాన శిబిరాల్లో యువత సులువుగా తమవర్గాన్ని నిర్ధారించుకుంటున్నారు.

యువభారత్ శక్తి ఫౌండేషన్.. 56 గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు

సత్తుపల్లిలోని యువభారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడం ప్రారంభించారు. 2014 నుంచి సంస్థ



బాధ్యులు యువతకు అవగాహన కల్పించి పెద్దఎత్తున వారిని సభ్యులుగా చేర్చుకుని ఎవరికి రక్తం అవసరమైనా సాయం చేస్తున్నారు. ప్రతి ఒక్కరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో 2018 నుంచి గ్రామాల్లో, మున్సిపాలిటీలో ఉచితంగా బ్లడ్ గ్రూపింగ్ శిబిరాలను నిర్వహిస్తున్నారు. వాటిని తెలుసుకోవడంతోపాటు రక్తదాన ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తున్నారు. సత్తుపల్లి, వేంసూరు, దమ్మపేట మండలాల్లోని 56 గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి వేలాది మందికి తమ బ్లడ్ గ్రూపులను తెలియజేశారు.

యువసేవా సంస్థ.. మూడు వేల మందికి పరీక్షలు

సత్తుపల్లి ప్రాంతానికి చెందిన యువ సేవా స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచిత బ్లడ్ గ్రూపింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నారు. సత్తుపల్లి మండలం తోపాటు వేంసూరు, పెనుబల్లి, ఖమ్మం, కొణిజర్ల ప్రాంతాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి దాదాపు 3వేల మందికి తమ రక్త గ్రూపులను తెలియజేశారు. యువతకు రక్తదానం చేయడం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ 2017 నుంచి నిర్విరామంగా సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం చేస్తున్నారు. అత్యవసర సమయంలో వెంటనే స్పందించి బాధితులకు రక్తాన్ని దానం చేసేలా కృషి చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి: కె.వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్, సీహెచ్‌సీ, సత్తుపల్లిప్రతి ఒక్కరూ తమ బ్లడ్ గ్రూపును తెలుసుకోవాలి. కాన్పుల సమయాల్లో రక్తం తక్కువ అయిన గర్భిణులకు, రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలు నిలపడానికి, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా రక్తదానం చేయడం కోసం పరీక్ష చేయించుకోవాలి. చాలా మందికి ఇప్పటికీ తమ గ్రూప్ ఏంటో కూడా తెలియదంటే అతిశయోక్తి కాదు. ఈ ఆధునిక యుగంలో యువతతోపాటు పెద్దలు కూడా ఏ మాత్రం ఆలస్యం చేయకుండా నిర్ధారించుకోవాలి.

# అభివృద్ధి ఆకాంక్ష.. గుండాలకు మహర్దశ



కొత్తగూడెం : మన్యం ప్రాంతంలోని గుండాల మండలానికి మహర్దశ పట్టింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఈ మండలం సమ్మిళిత అభివృద్ధికి కేంద్ర ఆర్థిక సంఘం నేరుగా నిధులు మంజూరు చేయనుంది. అక్కడ ఇప్పటికే అమలులో ఉన్న పథకాలను ఏకీకృతం చేయటం, వాటి ఫలితాలను బేరీజు వేస్తూ పౌరుల జీవన ప్రమాణాలను పెంచటంతో పాటు పాలనను మెరుగుపరచటంపై కేంద్రం దృష్టి సారించనుంది. ఈ ఏడాది జనవరిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించిన యాస్పిరేషనల్ బ్లాక్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఏబీడీపీ)లో భాగంగా గుండాల మండలాన్ని యాస్పిరేషనల్ బ్లాక్‌గా నీతిఆయోగ్ గుర్తించింది. మండలంలోని అన్నిశాఖల అధికారులు అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ ప్రియాంక అల ఆదేశాలిచ్చారు.వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి దేశంలో అత్యంత వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి వాటిని అన్ని రంగాల్లో అభివృద్ధిపరచటమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం 2023-24 సంవత్సరానికి రూ.100 కోట్లు కేటాయించింది. 2018లో ప్రారంభించిన యాస్పిరేషనల్ జిల్లా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం విజయవంతం కావడంతో దానికి కొనసాగింపుగా బ్లాక్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ప్రారంభించింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 500 బ్లాకులను గుర్తించి వాటిని అభివృద్ధి చేయాలని భావిస్తోంది.

అన్నిశాఖల సమన్వయంతో..యాస్పిరేషనల్ బ్లాక్‌గా గుర్తించిన ప్రాంతంలో అన్నిశాఖలు, ఏజెన్సీల సమన్వయంతో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సమర్థంగా అమలుచేస్తూ సమ్మిళిత అభివృద్ధి సాధించటమే ప్రధానం.

ఉదాహరణకు బ్లాకు స్థాయిలో పిల్లల చదువులు, ఆరోగ్యం మెరుగుపరచడానికి ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధిశాఖ కలిసి పనిచేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలకు సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని కేంద్రం అందిస్తుంది. అభివృద్ధి కార్యక్రమాల అమలు బాధ్యత మాత్రం రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలదే.అయిదు అంశాల ఆధారంగా..బ్లాకు స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలను అయిదు అంశాలు, 39 కొలమానాలుగా విభజించి అభివృద్ధిని అంచనా వేయనున్నారు. అంశాల వారీగా పనితీరును కొలవటానికి మార్కులు కేటాయిస్తారు. ప్రతినెలా సాధించిన ప్రగతిని జిల్లా అధికారులకు నివేదించాల్సి ఉంటుంది. వీటి ఆధారంగా దేశవ్యాప్తంగా గుర్తించిన బ్లాకులకు ర్యాంకులు ఇవ్వనున్నారు. అభివృద్ధిలో ముందంజలో ఉన్న బ్లాకులకు అదనపు నిధులు మంజూరు చేస్తారు. ఈవిధంగా యాస్పిరేషనల్ బ్లాకుల మధ్య పోటీ వాతావరణాన్ని నెలకొల్పటం వల్ల త్వరితగతిన అభివృద్ధి సాధించవచ్చునని అధికారులు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'యాస్పిరేషనల్ బ్లాక్ డెవలప్‌మెంట్' ప్రోగ్రాంలో గుండాల మండలం ఎంపికవటం హర్షణీయం. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు మంజూరవటంతో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందవచ్చు. విద్య, వైద్యం, ఇతర రంగాల్లో మౌలిక వసతులు మెరుగుపడతాయి. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తే అదనపు నిధులు పొందడానికి అవకాశం ఉంటుంది. సత్యనారాయణ, ఎంపీడీఓ, గుండాల

# నిఘా తరిగిపోతోంది.. తుక్కు తరలిపోతోంది

పాల్వంచ : పాల్వంచ కేటీపీఎస్ (కొత్తగూడెం థర్మల్ విద్యుత్తు కేంద్రం)లోని ఓ అండ్ ఎం కర్మాగారం నుంచి తుక్కు (పాత ఇనుము) తరలింపులో మాయాజాలం జరుగుతోంది. రూ.కోట్ల విలువైన తుక్కును అక్రమంగా తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగం సహా కొందరు అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. ఓఅండ్ఎం కర్మాగారం 50 ఏళ్ల కాలపరిమితి ముగిసింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాలతో టీఎస్ జెన్కో అధికారులు 2020, మార్చి 21న ఉత్పత్తి నిలిపివేశారు. కర్మాగారం కూల్చివేత పనుల టెండరును 2023, జనవరి 18న ఓ ప్రైవేటు సంస్థ దక్కించుకుంది. పాత యంత్ర పరికరాలు సహా తుక్కుకు రూ.485.05 కోట్ల విలువ లెక్కగట్టారు. ఆ మొత్తాన్ని దశల వారీగా చెల్లిస్తూ, 32 నెలల్లో తుక్కును పూర్తిగా తరలించుకునేలా ఇరువైపులా ఒప్పందం జరిగింది. ఇంతవరకు బాగానే ఉన్నా, అనుమతిచ్చిన కంటే ఎక్కువ మొత్తంలో యాజమాన్యం కళ్లుగప్పి తుక్కు తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తరలించే సొత్తు విలువ రూ.కోట్లల్లో ఉంటుందని అంచనా.

అంతా ఎస్పీఎఫ్ కనుసన్నల్లోనేతుక్కుగా మార్చిన పాత ఇనుము, యంత్రాలను బయటకు తీసుకెళ్లడానికి గుత్త సంస్థ ప్రతినిధులు అనుమతి తీసుకోవాలి. ఈ సమయంలో ఆ సంస్థ చెల్లించిన మొత్తానికి సమానమైన తుక్కు తీసుకెళ్లేలా అధికారులు నియంత్రిస్తారు. కానీ అనుమతి ఇచ్చిన మొత్తం కంటే ఎక్కువగా పాత ఇనుమును సంస్థ తరలించుకు పోతోందని.. దీని విలువ రూ.కోట్లల్లోనే ఉంటుందని విశ్వసనీయ సమాచారం. దీన్ని అడ్డుకోవాల్సిన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగంతో పాటు కొందరు అధికారులకు సంస్థ వారు ముందే ముడుపులు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. లోడు బయటికి వెళ్తే చాలు, అక్కడ ఉండే ఎస్పీఎఫ్ అధికారులు, సంబంధిత గేట్ ఏరియా ఉద్యోగులకు లంచం చెల్లిస్తున్నారని సమాచారం. ఇదేకాక, ఓఅండ్ఎం కర్మాగార ప్రహరీకి భారీ రంధ్రాలు పెట్టి పాత సామగ్రి, విలువైన వస్తువులు అడ్డదారిలో తరలిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇందుకు ఓ ఎస్పీఎఫ్ ఉన్నతాధికారి, సిబ్బంది సహకరిస్తున్నట్లు తెలుస్తోంది.ఓ అధికారి ఇష్టారాజ్యంఓ అండ్ ఎం కర్మాగారం ప్రాంతం నుంచి ఓ ఎస్పీఎఫ్ ఉన్నతాధికారి తన నివాసానికి కావాల్సిన సామగ్రిని తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు ఉద్యోగులతోనూ ఆయన ఇంటి పనులను బలవంతంగా చేయించుకుంటున్నారు. కూల్చివేసే కర్మాగారంలో మొత్తం 8 షెడ్లు ఉన్నాయి. వాటికి సీల్ వేసి 'టీఎస్ జెన్కో ప్రాపర్టీ.. నాట్ ఫర్ సేల్' అనే సీల్ వేశారు.

# మూడు నెలలుగా జీతాలు లేక..

ములుగు : హనుమకొండలోని జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెగ్యులర్‌గా 16 మంది, విశ్రాంత ఉద్యోగులు 64 మంది, ఆరుగురు ఔట్ సోర్సింగ్, 10 మంది పార్ట్‌టైంగా విధులు నిర్వర్తిస్తున్నారు. జీతాలు రావడం లేదని సంస్థ కార్యదర్శి శశిజాదేవి దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టరేట్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌లో కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఆమె స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఉమ్మడి జిల్లాలో ఐదు జిల్లాలు మినహా హనుమకొండ జిల్లాలో పని చేస్తున్న



వారికి మాత్రమే జీతభత్యాలు రాలేదు. ఆర్థికంగా, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. జీతం రాకపోవడంతో కుటుంబ పోషణకు, ఔషధాలకు కొనుగోలు, ఇతరత్రా వాటికోసం అప్పులు చేస్తున్నామని చెబుతున్నారు. ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

# తొలిసారి రూ.100 కోట్లు రాబడి

ఖమ్మం : ఖమ్మం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మొదటిసారి రూ.100 కోట్లు ఆదాయం ఆర్జించింది. ఉభయ జిల్లాల్లో తొలిసారిగా ఈ ఘనత సాధించిన కార్యాలయంగా నిలిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి ఆఖరు వరకు ఉండగా ఫిబ్రవరి 20 నాటికే 13,704 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్లు చేసి ఈ ఘనత అందుకుంది. ఉభయ జిల్లాల్లో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆదాయం రూ.200 కోట్లు కాగా.. ఒక్క ఖమ్మం కార్యాలయం నుంచే సగం లభించింది. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఇది మరింత పెరగనుంది. ఖమ్మం జిల్లాలో ఖమ్మం, మధిర, వైరా, కల్లూరు, సత్తుపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్, భద్రాద్రి జిల్లాలో కొత్తగూడెం, ఇల్లెందు, భద్రాచలం, బూర్గంపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ఖమ్మం కార్యాలయం పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువగా సాగుతుంది.




ఖాళీ స్థలాలు, వాణిజ్య భవనాలు, ఇళ్లు, అపార్ట్‌మెంట్ల క్రయవిక్రయ లావాదేవీలు అధికంగా ఉంటాయి. ఖమ్మంలో స్థలాలు, భవనాల మార్కెట్ విలువ సైతం ఎక్కువ.

రికార్డు సృష్టించాంఅడపా రవీంద్రబాబు, ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రార్–1

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మరో 40 రోజులు మిగిలి ఉండగానే ఖమ్మం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రూ.100 కోట్లు ఆదాయం సాధించి రికార్డు సృష్టించింది. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి నగరాల్లోని కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా పెద్ద మొత్తంలో ప్రభుత్వానికి ఆదాయం లభించింది.

# నెత్తురోడుతున్న రహదారులు

కరీంనగర్ : ఒక్క క్షణం ఏమరుపాటుతో నిండు ప్రాణాలు బలవుతున్నాయి. అతివేగం.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలతో ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతున్న వారితో పాదచారులు, ద్విచక్రవాహన చోదకులకూ ముప్పు వాటిల్లుతోంది. తరచూ చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కల్గిస్తున్నాయి. పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడేళ్లలో 1648 ఘటనలు జరగగా, 595 మృతి చెందారు.

19 జనవరికట్టారాంపూర్‌కు చెందిన ధరావత్ సంపత్(34) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై కరీంనగర్ నుంచి నగునూర్ గోదాంకు వెళుతుండగా ఎలబోతారం క్రాస్ వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందారు.

1 ఫిబ్రవరికరీంనగర్‌కు చెందిన సాయిబాబా(19) తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీ–సుభాష్‌నగర్ ప్రాంతంలో ఆటోను తప్పించబోయి కింద పడిపోయాడు. ఎదురుగా వచ్చిన లారీ అతన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

11 ఫిబ్రవరి

కొండపల్కలకు చెందిన శ్రీకాంత్(28) అనే యువకుడు ద్విచక్ర వాహనంపై కరీంనగర్‌కు వెళ్తుండగా మానకొండూర్ ఖాదర్‌గూడెం సమీపంలో వెనక వచ్చిన బొలెరో ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించాడు.

20 ఫిబ్రవరి

మానకొండూర్ మండలం రంగపేట స్టేజ్ వద్ద ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. మండలంలోని ఈదులగట్టెపల్లికి చెందిన దాంసాని అశోక్‌రెడ్డి(36) అనే రైతు ద్విచక్రవాహనంపై కల్లెడకు వస్తుండగా రంగపేట వద్ద ఎదురుగా వచ్చిన మరో ద్విచక్రవాహనం ఢీకొంది. ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. మరో వాహనంపై ఉన్న ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు.

మద్యం మత్తులో చోదకం

మితిమీరిన వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలను నడపడం రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. 2022లో మద్యం తాగి నడుపుతున్న 11,867 మందిని పోలీసులు తనిఖీల్లో పట్టుకున్నారు. వీరికి కోర్టు జరిమానా విధించింది. మద్యం తాగి వాహనాలు నడపడంతో వీరేకాకుండా పాదచారులు, ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు.

మృత్యు ప్రాంతాలు

500 మీటర్ల రోడ్డు పరిధిలో ఏడాదికి సగటున ఒకటి అంతకంటే ఎక్కువ ప్రమాదాలు జరిగితే వాటిని బ్లాక్ స్పాట్లు గా నిర్ధారిస్తారు. రోడ్డు, భవనాల శాఖ, రవాణా, పోలీసు శాఖ ఆధ్వర్యంలో అధిక ఘటనలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించారు.

ప్రమాదకర పాయింట్లు ('డి' స్థాయివి)తిమ్మాపూర్ మండలంలో అల్గునూర్ చౌరస్తా, ఎల్ఎండీ ఎస్‌బీఐ ప్రాంతం, సుభాష్‌నగర్, రామకృష్ణకాలనీ, నుస్తులాపూర్, రేణికుంట స్టేజ్, గన్నేవరం ప్రాంతంలో గుండ్లపల్లి చౌరస్తా.మానకొండూర్ మండల పరిధిలో చెరువుకట్ట, పోలీసు ఠాణా ప్రాంతం, ఈదులగట్టెపల్లి, చంజర్ల, గటుదుద్దెనపల్లి పెట్రోల్ బంక్. హుజూరాబాద్ పరిధిలో కేశవపట్నం గుట్టమలుపు, లింగాపూర్ క్రాస్‌రోడ్డు, పట్టణంలో పెద్దమొరి, పరకాల క్రాస్ రోడ్డు, పెంచికల్ క్రాస్ రోడ్డు గంగాధర పరిధిలో కురిక్యాల మూలమలుపు, పూడూరు–ఆరెపల్లి మూలమలుపు, వెదిర బస్టాప్. కరీంనగర్ రూరల్ పరిధిలో తీగలగుట్టపల్లి, నగునూర్–ఎలబోతారం మార్గం.ప్రత్యేక సూచికలు ఏర్పాటు చేయిస్తాం– ఎల్.సుబ్బారాయుడు, కరీంనగర్ పోలీస్ కమిషనర్

అన్ని శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకుంటాం. అతివేగం, అజాగ్రత్త, సాంకేతికపరంగా రోడ్డు మార్గం లేకపోవడంతోనే అవి జరుగుతున్నాయి. ఎక్కువ జరిగే ప్రాంతాలపై దృష్టి సారించి వాహనదారులు జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖాపరంగా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక సూచికలు ఏర్పాటు చేయిస్తాం.

# రైతులకు 'యాప్'సోపాలు ఉండవిక



ఖమ్మం : ఆయిల్‌పామ్ సాగులో రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలు వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానంలో ఉన్నాయి. తెలంగాణలో ఆయిల్‌పామ్ విస్తరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ పంట సాగుకు ముందుకొచ్చే రైతులకు సహకారం అందిస్తోంది. రాయితీపై మొక్కలు సరఫరా చేయటంతో పాటు అంతర పంటల సాగుకు బిందు సేద్యం పరికరాలను రాయితీపై ఇస్తోంది. ఇందులో భాగంగానే ప్రత్యేకంగా 'యాప్'ను రూపొందించింది. 'యాప్'లో రైతులకు అవసరమైన సూచనలు, నిర్వహణ, సాంకేతిక సలహాల కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఉద్యానశాఖ అధికారులకు హైదరాబాద్‌లో వారం పాటు శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం కొత్త రైతుల నమోదు కార్యక్రమం మొదలైంది. గతంలో బిందు సేద్యం, ఆయిల్‌పామ్ పథకాలు ఉపయోగించుకున్నవారు, ఆయిల్‌పామ్ సాగు చేసిన రైతుల వివరాలనూ యాప్‌లో నిక్షిప్తపరుస్తున్నారు.

సమగ్ర సమాచారం 'యాప్'లో నిక్షిప్తం

ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కర్షకులు రోజుల తరబడి తిరిగే అవకాశం లేకుండా 'యాప్' ద్వారా వివరాలను ప్రభుత్వం తెలియజేస్తుంది. యాప్‌లో నమోదైన రైతులకు మొక్కల సరఫరా, బిందు సేద్యం, ఇతర ప్రోత్సాహకాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తుంది. ఇకనుంచి ఆయిల్‌పామ్ సాగుకు పూనుకునే అన్నదాతలు తప్పనిసరిగా తమ పేరును 'యాప్'లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో ఆయిల్‌పామ్‌కు 'యాప్' లేదు. డ్రిప్‌కు ప్రత్యేకంగా ఉండేది. తాజాగా ఈరెండింటికి కలిపి ఉద్యానశాఖ యాప్‌ను రూపొందించింది. ప్రస్తుతం ప్రయోగాత్మక దశలో ఉంది.

రిజిస్ట్రేషన్ ఇలా..

ఆయిల్‌పామ్ సాగు చేయాలనుకున్న రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డుతో మీ–సేవ కేంద్రం లేదా ఈయాప్ ద్వారా నమోదు కావాల్సి ఉంటుంది. ఈ సమాచారం ఉద్యానశాఖ అధికారులకు చేరుతుంది. సాగుభూమి విస్తీర్ణం, ప్రాంతం, నీటి సౌకర్యానికి సంబంధించిన విషయాలను అధికారులు పరిశీలించి అర్హత ఉంటే వారి వివరాలను డేటాలో నిక్షిప్తపరుస్తారు. అర్హత ఉన్నదీ లేనిదీ కూడా రైతులకు యాప్‌లో తెలియజేస్తారు. నివేదికను కలెక్టర్‌కు అందజేస్తారు. అర్హత కలిగిన కర్షకుల వివరాలను మొక్కలు సరఫరా చేసే కంపెనీ, బిందు సేద్యం పరికరాలు అందించే సంస్థకు ఉద్యానశాఖ అధికారులు చేరవేస్తారు. మొక్కలు, బిందు సేద్యం పరికరాలను ఎప్పుడు తీసుకోవాలనే సమాచారం యాప్ ద్వారా అన్నదాతలకు అందుతుంది.

# ఆసరా అందక.. కష్టాలు తీరక



ఖమ్మం : నిరుపేద కుటుంబం. భార్యభర్తలు కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని వెళ్లదీస్తున్నారు. సాఫీగా సాగిపోతున్న ఆ కుటుంబంలో మూడేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం తీరని శోకాన్ని మిగిల్చింది. ఇంటిపెద్ద తీవ్రగాయాల పాలై ప్రాణాపాయం నుంచి బయటపడినా.. మంచానికే పరిమితయ్యాడు. ఆయనకు సపర్యలు చేస్తూ భార్య కూడా ఇంటివద్దే ఉంటోంది. ఆసరా పింఛను కోసం దరఖాస్తు చేస్తే తాను మృతి చెందాడని అధికారుల తప్పుగా నమోదు చేయడంతో వచ్చే రేషన్ బియ్యం నిలిచిపోయాయి. ఇల్లు గడవని పరిస్థితిలో పిల్లలిద్దరు చదువులు మాని పనులకు వెళ్తున్నారు..

మూడేళ్లుగా మంచంపైనే..సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామానికి చెందిన గద్దల రాంబాబు మూడేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఖమ్మంతోపాటు హైదరాబాద్ తరలించి వైద్యం చేయించి ప్రాణాన్ని కాపాడుకోగలిగారు. కానీ పూర్తి స్థాయిలో నయం చేయించడానికి ఆ పేద కుటుంబం ఆర్థిక పరిస్థితి సరిపోలేదు. తొంటి పక్కటెముకలు విరిగిపోయి, నరాలు చచ్చుబడటంతో శస్త్రచికిత్స చేయించాలని, ఇందుకు దాదాపు రూ.6లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. తమకు ఆర్థిక స్తోమత లేక చికిత్సలు చేయించలేదు. ఫలితంగా నాటి నుంచి ఇంట్లో మంచానికే పరిమితమయ్యారు. భార్య రాజేశ్వరి కూడా ఇంటి వద్దే ఉంటూ రాంబాబుకు సపర్యలు చేయాల్సి వస్తోంది. రాంబాబు మందులకు ప్రతి నెలా రూ.6వేల వరకు ఖర్చులు అవుతోంది. విధిలేని పరిస్థితిలో కుటుంబ పోషణకు తమ ఇద్దరు పిల్లలు చదువు మానేసి పనులకు వెళ్తున్నారు. ఆసరా పింఛను వస్తే కొంతైనా సాయంగా ఉంటుందని సదరం సర్టిఫికెట్‌తో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. సిబ్బంది తప్పిదం వల్ల రాంబాబు మృతి చెందినట్లు సంబంధిత సైట్‌లో నమోదైంది. దీంతో పింఛను మాట దేవుడెరుగు ఇదివరకు రేషన్ కార్డు ద్వారా వచ్చే బియ్యం కూడా రాకుండా నిలిచిపోయింది. అధికారులను సంప్రదించి గోడు వెళ్లబోసుకుంటే సరి చేసి పింఛన్ మంజూరు చేయిస్తామని చెపుతూ కాలం వెళ్లదీస్తున్నారు. కానీ నేటికీ సమస్యను పరిష్కరించలేదు. అధికారుల తప్పిదం ఆ కుటుంబానికి శాపంలా మారింది. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి జరిగిన తప్పిదాన్ని సరి చేసి ఆసరా పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేస్తోంది. దాతలెవరైనా స్పందించి ఆపరేషన్‌కు తమవంతు సాయం చేయాలని ఆ కుటుంబం వేడుకుంటోంది.

# దండిగా నిధులు.. కదలని పనులు



ఖమ్మం : ఇది ఖమ్మం జిల్లా పల్లిపాడు– ఏన్కూరు వరకు ఉన్న ఆర్అండ్‌బీ రహదారి. ఈ మార్గం గుండా నిత్యం వేలాది వాహనాలు భద్రాద్రి జిల్లాకు రాకపోకలు సాగిస్తుంటాయి. తరచూ ఈరోడ్డు మరమ్మతులకు గురవుతుంది. గడిచిన వర్షాకాలంలో కురిసిన వానలకు గుంతలమయంగా మారింది. రహదారి మరమ్మతులకు ప్రభుత్వం రూ.3.8 కోట్లతో టెండర్లు ఆహ్వానించింది. 5 కి.మీ. మేర రహదారి మరమ్మతులకు ఇప్పటివరకు మూడుసార్లు టెండర్లు పిలిచినా గుత్తేదారుల నుంచి స్పందనే లేదు. ఇటీవల మరోసారి టెండర్లు ఆహ్వానించారు.భారీ వర్షాలు, వేలాది వాహనాల రాకపోకలతో మరమ్మతులకు గురైన రోడ్లను బాగుచేసేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించినా.. పనులు చేపట్టేందుకు గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో గ్రహణం వీడటం లేదు. మూడు, నాలుగుసార్లు అధికారులు టెండర్లు ఆహ్వానించడం.. గుత్తేదారుల నుంచి స్పందన లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు పరిస్థితి తయారైంది.

టెండర్లకు స్పందన కరవు..

2022 నవంబర్‌లో రాష్ట్రవ్యాప్తంగా రహదారుల పరిస్థితిపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష జరిపారు. సీఎం సూచన మేరకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారుల మరమ్మతులకు అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఆర్అండ్‌బీ రోడ్ల మరమ్మతులకు ఖమ్మం జిల్లాకు రూ.154 కోట్లు, భద్రాద్రి జిల్లాకు రూ.89 కోట్లు మంజూరయ్యాయి. పంచాయతీరాజ్ రహదారులను బాగు చేసేందుకు ఖమ్మం జిల్లాకు రూ.78 కోట్లు, భద్రాద్రి జిల్లాకు రూ.59 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. గతేడాది డిసెంబర్ రెండోవారానికే టెండర్ల గడువు ముగిసింది. అయినా ఉభయ జిల్లాల్లో ఎక్కువ రహదారులకు టెండర్లు దాఖలు కాలేదు. గతంలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటం వల్ల గుత్తేదారులు టెండర్ల దాఖలుకు ఆసక్తి చూపడం లేదనే వాదనలు వ్యక్తమవుతున్నాయి. కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులు, అధికారుల నుంచి పర్సంటేజీల డిమాండ్ ఎక్కువ ఉండటమూ మరో కారణంగా తెలుస్తోంది. నిధులున్నా రహదారుల దుస్థితి మారకపోవడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ అంశంపై వివరణ కోరేందుకు సంబంధిత అధికారులను ఫోన్‌లో సంప్రదించినా స్పందించలేదు.

మచ్చుకు కొన్ని.. వైరా నియోజకవర్గంలో సుమారు రూ.20 కోట్ల విలువైన 12 పనులకు టెండర్లు వేసేందుకు గుత్తేదారులు ఆసక్తి చూపడం లేదు. ఏన్కూరు– జూలూరుపాడు మధ్యలో 2 కి.మీ. రహదారి మరమ్మతుకు రూ.1.40 లక్షలతో టెండర్లు పిలిచినా స్పందన లేదు. అశ్వారావుపేట–వాగొడ్డుగూడెం మధ్య కిలోమీటరున్నర రహదారి మరమ్మతులకు రూ.23 లక్షలు మంజూరయ్యాయి. ఇప్పటివరకు రెండుసార్లు టెండర్లు పిలిచినా స్పందన లేదు. మూడోసారి టెండర్లు ఆహ్వానించారు కారేపల్లి మండలం ఓపెన్ కాస్ట్ మైన్స్ నుంచి తిమ్మారావుపేట రోడ్డు మరమ్మతులకు రూ.95 లక్షలు మంజూరయ్యాయి. టెండర్లు పిలిచినా స్పందన లేదు.అశ్వారావుపేట మండలం శ్రీరంగపురం–అల్లిగూడెం వరకు 4 కి.మీ. రోడ్డు పనులకు రూ.52 లక్షలతో రెండుసార్లు టెండర్లు పిలిచినా గుత్తేదారుల నుంచి స్పందన లేదు. తాజాగా మరోసారి టెండర్లు ఆహ్వానించారు. ఇల్లెందు మండలం తుంటబాలతండా నుంచి పోచారంతండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3.40కోట్లు మంజూరైనా ఇప్పటివరకు అతీగతి లేదు. ఇల్లెందు మండలం పూబెల్లి నుంచి దండగుండాల వరకు బీటీ రోడ్డు వేసేందుకు రూ.1.90 కోట్లు మంజూరైనా టెండర్లలో ముందడుగు పడటం లేదు.

# వైద్యుల నిర్లక్ష్యం.. పీజీ విద్యార్థులపై భారం

వరంగల్ : వరంగల్ ఎంజీఎంలో పీజీ విద్యార్థిని ధరావత్ ప్రీతి ఆత్మహత్యాయత్నం ఘటనతో ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం మరోమారు బయటపడింది. ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉండడం, ఉన్న కొద్ది మంది కూడా విధులను పూర్తిస్థాయిలో నిర్వర్తించకుండా పీజీ వైద్య విద్యార్థులు, సీనియర్ రెసిడెంట్ల (ఎస్ఆర్)పైనే వదిలేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. విధుల్లో ఉన్న పీజీ విద్యార్థులు ఎంజీఎంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో పనిచేయాలి. వైద్యుల్లో చాలా మంది సొంత ఆసుపత్రులకే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. ఎంజీఎంకు ఉదయం వేళ కొద్దిసేపు వచ్చి సంతకాలు చేసి వెళ్లిపోతున్నారు. మత్తు ఇవ్వడం, శస్త్రచికిత్సలు, రౌండ్లు వేయడం లాంటివన్నీ పీజీ వైద్యులకే వదిలేస్తుండటంతో వారు ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. కరోనా సమయంలోనూ కొవిడ్ వార్డుల్లో పర్యవేక్షణ చేయకుండా పీజీ సీనియర్ విద్యార్థులకు అప్పజెప్పడం, వారే జూనియర్లకు ఆదేశాలు ఇస్తుండడంతో విద్యార్థుల మధ్య విభేదాలు తలెత్తుతున్నట్టు సమాచారం.

నిబంధనల ప్రకారం

ప్రతి యూనిట్లో ఒక ప్రొఫెసర్, ఒక అసోసియేట్ ప్రొఫెసర్, నలుగురు అసిస్టెంటు ప్రొఫెసర్లు ఉండాలి. అసిస్టెంటు ప్రొఫెసర్లు డీఎంఓ, సీఎంవోలుగా విధులు నిర్వహిస్తారు. వారి కింద సీనియర్ పీజీ వైద్యులు ఏడీఎం, ఏడీఎస్ఓలుగా పనిచేస్తారు. ఎంజీఎం ఆసుపత్రిలో ప్రస్తుతం అసిస్టెంటు ప్రొఫెసర్లు చాలామంది తమ ప్రైవేటు క్లినిక్‌లకు సమయాన్ని కేటాయించి, విధులను పీజీలపై వేస్తున్నారు. ఆ ఫలితంగానే జూనియర్లను సీనియర్లు వేధించడమనేది మొదలవుతోంది. దీనికితోడు థియేటర్లలో ఒక్కో ఆపరేషన్ పూర్తవ్వడానికి ఎన్ని గంటలు పడుతుందో సమయం తెలియదు. కొన్నిసార్లు డ్యూటీ సమయం ముగిసినా పనిచేయాల్సి వస్తుంది. అలాంటప్పుడు జూనియర్లకు, సీనియర్లకు మధ్య పొరపొచ్చాలు వస్తుంటాయి. అలాంటివి జరిగినప్పుడు ప్రాథమికంగా గుర్తించి నివారించాలి.

డాక్టర్ సైఫ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

ములుగు రోడ్డు: డాక్టర్ ప్రీతి ఆత్మహత్యాయత్నానికి కారకుడైన డాక్టర్ సైఫ్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు, వేధింపులు, ర్యాగింగ్ చట్టం తదితర సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ తెలిపారు. ప్రీతి తండ్రి, రైల్వే ఏఎస్సై నరేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాజీపేటకు చెందిన డాక్టర్ సైఫ్‌ను విచారిస్తామని ఆయన వివరించారు.

ముగ్గురు మృతి చెందినా మారలేదు

ఎంజీఎం ఆసుపత్రిలోని అత్యవసర ఆపరేషన్ థియేటర్‌లో 6 నెలల క్రితం మత్తు మందు వికటించి ముగ్గురు మృతిచెందారు. అందులో చెన్నారావుపేట మండలానికి చెందిన 8 సంవత్సరాల బాలుడు ఉన్నాడు. శస్త్రచికిత్స చేయడానికి ముందు ఇచ్చే మత్తుమందు వికటించిన సమయంలో పీజీ వైద్యులకు సూచనలు చేయాల్సిన అసిస్టెంటు ప్రొఫెసర్లు అందుబాటులో లేకపోవడమే కారణమని అప్పట్లో చర్చ జరిగింది. తమ తప్పిదాన్ని కప్పిపుచ్చుకోవడానికి మత్తుమందు తయారు చేసిన కంపెనీ లోపం ఉందని ఇక్కడి వైద్యులు ప్రభుత్వానికి నివేదిక పంపించి తప్పించుకున్నారు. వాస్తవంగా ఇప్పటి వరకు మత్తుమందు వికటించి రోగులు చనిపోవడానికి కారణం పీజీ వైద్యులపై వదిలేసి వెళ్లడమేనని ఆసుపత్రిలో చర్చ సాగుతోంది.

విచారణకు మంత్రి ఆదేశం

బాలసముద్రం: వైద్య విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందించారు. నగర పోలీసు కమిషనర్ రంగనాథ్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశించారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

# ముగ్గురికే డయాలసిస్

కోరుట్ల : కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మూత్ర పిండ వ్యాధి బాధితులకు డయాలసిస్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రి పై అంతస్థులో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని గత నెల 5 న వైద్యా ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. ఈ నెల 2 నుంచి డయాలసిస్ సేవలను ప్రారంభించారు. కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, కథలాపూర్, మేడిపల్లి మండలాలకు చెందిన 50 మంది మూత్ర పిండ వ్యాధి బాధితులు ఆసుపత్రిలో పేర్లు నమోదు చేసుకున్నారు. ఆసుపత్రిలో డయాలసిస్ చేసేందుకు 5 యంత్రాలు అందుబాటులో ఉన్నా ప్రస్తుతం ముగ్గురికి మాత్రమే వైద్య సేవలందిస్తున్నారు.

తగ్గిన దూర భారం

కోరుట్ల పరిసర ప్రాంతాల వారు డయాలసిస్ కోసం కరీంనగర్,



జగిత్యాల ప్రాంతాలకు వెళ్లేవారు. ప్రైవేటు ఆసుపత్రిలో రూ.4 వేల వరకు చెల్లించేవారు. ఆర్థిక భారంతో పాటు దూర భారం ఉండేది. ప్రస్తుతం కోరుట్ల ఆసుపత్రిలోనే వైద్యసేవలు అందుతున్నా ముగ్గురు మాత్రమే వైద్య సేవలు పొందుతున్నారు. మిగతా వారు జగిత్యాల, కరీంనగర్ ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించుకుంటే రూ.2 వేల పింఛనుతో పాటు, బస్సు పాసు సౌకర్యం ప్రభుత్వం అందిస్తుంది.

జనరేటర్ లేక ఇబ్బందులు

డయాలసిస్ యంత్రాలకు విద్యుత్తు అవసరం తప్పనిసరి. కొన్ని సమయాల్లో విద్యుత్తుకు అంతరాయం కలగడంతో పూర్తి స్థాయిలో వైద్యసేవలందించలేని పరిస్థితి ఉంది. గంటల పాటు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగితే డయాలసిస్ చేసుకునే వ్యక్తి అనారోగ్యానికి గురికావలసిన పరిస్థితి ఉంటుంది. వ్యక్తిని అత్యవసరంగా దూర ప్రాంతాలకు తరలించడం ఆర్థిక భారంతో పాటు ప్రాణాపాయం తలెత్తే అవకాశం ఉంది. జనరేటర్ సౌకర్యం ఉంటే ఉదయం 6:30 నుంచి రాత్రి 8:30 గంటల వరకు సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో ప్రతి రోజు 15 మందికి డయాలసిస్ సేవలు అందనున్నాయి.

ఉన్నతాధికారులకు నివేదించాం..– డా.సునీత, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి

డయాలసిస్ కేంద్రానికి 125 కేవీ జనరేటర్ అవసరం ఉంది. జనరేటర్ కోసం ఉన్నతాధికారులకు నివేదించాం. త్వరలోనే జనరేటర్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి వైద్యసేవలందిస్తాం.

# సౌదీ యువరాజుతో ప్రధాని మోదీ భేటీ.. ద్వైపాక్షిక సంబంధాలపై కీలక చర్చ!



దిల్లీ: ప్రాంతీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థిరత్వం, సంక్షేమంలో భారత్–సౌదీ అరేబియాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఎంతో కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సౌదీ యువరాజు, ప్రధాని మహ్మద్ బిన్ సల్మాన్‌తో భేటీ సందర్భంగా మాట్లాడిన మోదీ.. భారత్‌కు అత్యంత వ్యూహాత్మక భాగస్వాముల్లో సౌదీ అరేబియా ఒకటని అన్నారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా ఇరుదేశాలు కొత్త అంశాలతో తమ సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటున్నాయన్నారు. దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో మోదీ, మహ్మద్ బిన్ సల్మాన్‌లు ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై విశ్లేషణ జరిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఇరుదేశాల సన్నిహిత భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు అనేక మార్గాలను అన్వేషించామన్నారు. ఇక సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ మాట్లాడుతూ.. భారత్‌లో పర్యటించడం సంతోషంగా ఉందన్నారు. జీ20 సదస్సును నిర్వహించినందుకు భారత్‌ను అభినందిస్తున్నానని.. ఈ సదస్సు వల్ల యావత్ ప్రపంచం ఎంతో ప్రయోజనం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాల గొప్ప భవిష్యత్తు కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని అన్నారు. కాగా.. భారత్‌లో మహ్మద్ బిన్ పర్యటించడం ఇది రెండోసారి. భారత్‌కు వ్యూహాత్మక భాగస్వాముల్లో సౌదీ అరేబియా కీలక దేశంగా ఉంది. గత కొన్నేళ్లుగా తీసుకుంటున్న చర్యలతో ఇరుదేశాల సంబంధాలు ఉన్నతస్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా రక్షణ, భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కృషి చేస్తున్నాయి. ఈ క్రమంలో భారత్–సౌదీ అరేబియా వ్యూహాత్మక భాగస్వామ్య మండలిని 2019లో ప్రకటించారు. 2020 డిసెంబర్‌లో అప్పటి భారత చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఎంఎ నరవణె కూడా సౌదీ అరేబియాలో తొలిసారి పర్యటించారు. అనంతరం ఇరుదేశాల సైనిక ఉన్నతాధికారుల మధ్య రాకపోకలు సాగుతున్నాయి.




విశాఖపట్నం: రాష్ట్రంలోని పరిణామాలను గమనిస్తున్నట్లు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చెప్పారని తెదేపా ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. విశాఖ పోర్టు గెస్ట్‌హౌస్‌లో అచ్చెన్న నేతృత్వంలో తెదేపా నేతలు గవర్నర్‌ను కలిశారు. తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టు, రిమాండ్ అనంతరం జరిగిన పరిణామాలు, ఏపీ పోలీసుల తీరుపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అచ్చెన్న మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర పరిణామాలపై గవర్నర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారన్నారు. తనకు కూడా తెలియకుండా అరెస్టు చేసినట్లు గవర్నర్ తెలిపారని అచ్చెన్న చెప్పారు.

**వైకాపా పరిస్థితి ప్రమాదకరంగా ఉంది :** "రాజకీయ కక్షతో చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారు. నాలుగేళ్ల పాలనలో అవినీతి కనిపించలేదా.. ఇప్పుడే ఎందుకు తెలిసింది. తెదేపా ఒంటరిగా పోటీ చేసినా 15 ఎంపీ సీట్లు వస్తాయని సర్వేలో తేలింది. జనసేనతో కలిసి పోటీచేస్తే వైకాపా చిరునామా గల్లంతవుతుందని సర్వేలు చెబుతున్నాయి. వైకాపా పరిస్థితి ప్రమాదకరంగా ఉందని ఐప్యాక్ సర్వేలో తేలింది. లోకేష్ పాదయాత్రను అణచివేయాలని యత్నించారు. కావాలని చంద్రబాబును జైలుకు పంపడం దారుణం. 48 గంటల పాటు రోడ్లపై తిప్పి సైకో ఆనందం పొందారు. చంద్రబాబు మనో ధైర్యాన్ని ఎప్పటికీ తొలగించలేరు. తెదేపాకు సంక్షోభాలు కొత్తకాదు. సంక్షోభాలను అవకాశంగా మలుచుకుని ముందుకెళ్తాం. ఈ కేసుతో తెదేపా నేతలకు సంబంధం ఏంటి? తప్పుడు ఆలోచన గల వ్యక్తులు ఉన్న ప్రభుత్వం ఇది. చంద్రబాబును జైలులో ఏమైనా చేస్తారనే అనుమానం ఉంది" అని అచ్చెన్న వ్యాఖ్యానించారు.

# తెదేపా ముఖ్యనేతలతో లోకేశ్ సమీక్ష.. తదుపరి ప్రణాళిక రెడీ!



విజయవాడ: తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాయి. చంద్రబాబు అరెస్టు తరువాత పరిణామాలు, నిరసనలపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమీక్షించారు. ముఖ్యనేతలు, పొలిట్ బ్యూరో సభ్యులతో ఇకపై చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు. పార్టీ నేతల సూచనలు, ఫీడ్ బ్యాక్ ఆధారంగా తదుపరి ప్రణాళికకు రూపకల్పన చేశారు. బంద్‌కు మద్దతిచ్చి.. నిరసనల్లో పాల్గొన్న జనసేన, సీపీఐ కార్యకర్తలకు ఈ సందర్భంగా లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. పోలీసుల దౌర్జన్యాన్ని ఎదుర్కొని నిరసనల్లో పాల్గొన్న పార్టీ నేతలు, కార్యకర్తలను అభినందించారు. పార్టీ నేతలను గృహనిర్బంధం చేసినప్పటికీ.. క్యాడర్ నిరసనల్లో పాల్గొందని ఆయన అన్నారు. నిరసనలను అణిచివేసేందుకు, బంద్‌ను అడ్డుకునేందుకు ప్రభుత్వం మొత్తం యంత్రాంగాన్ని వాడుతోందని విమర్శించారు. చంద్రబాబు అరెస్టును యావత్తు రాష్ట్రం ఖండించిందని, ప్రభుత్వ కుట్రపూరిత చర్యలపై అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వస్తోందని లోకేశ్ తెలిపారు.

# హౌస్ రిమాండ్ పిటిషన్‌పై తీర్పు వాయిదా



విజయవాడ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన తెదేపా అధినేత చంద్రబాబు జైలు రిమాండ్‌ను పిటిషన్‌పై తీర్పు మంగళవారానికి వాయిదా పడింది. చంద్రబాబు తరఫున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో ఇవాళ సుదీర్ఘంగా వాదనలు సాగాయి. సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. చంద్రబాబుకు ఇంట్లో కన్నా జైల్లోనే సెక్యూరిటీ ఉంటుందని కోర్టుకు వివరించారు. చంద్రబాబు ఆరోగ్యం బాగానే ఉందని, జైల్లో పూర్తి స్థాయి భద్రత కల్పించామని అదనపు ఏజీ న్యాయస్థానానికి తెలిపారు. జైల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లోనూ పోలీసు భద్రత ఉన్నట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 24 గంటలూ పోలీసులు విధుల్లోనే ఉంటున్నారని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వైద్య సదుపాయం కూడా ఏర్పాటు చేశామని అన్నారు. రాజమహేంద్ర కేంద్రకారాగారంలో 50 అడుగుల ఎత్తైన గోడలు ఉన్నాయని అదనపు ఏజీ కోర్టుకు తెలిపారు.

ఆర్థిక నేరాల్లో సాక్ష్యాలను ప్రభావం చేసే అవకాశం ఉండటం వల్ల.. చంద్రబాబును హౌస్ రిమాండ్‌కు అనుమతించవద్దని న్యాయస్థానాన్ని కోరారు. చంద్రబాబు తరఫున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. ఆయనకు జైలులో ప్రమాదం పొంచి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కరుడుగట్టిన నేరస్థులు, ఆయుధాలు వాడిన నేరస్థులు అదే జైల్లో ఉన్నారని, చంద్రబాబుకు ముప్పు ఉన్న నేపథ్యంలోనే ఎన్ఎస్‌జీ భద్రత కల్పించారని లూథ్రా కోర్టుకు తెలిపారు. కేంద్రం కల్పించిన సెక్యూరిటీకి సంబంధించిన అంశంపై ఏపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని కోర్టుకు విన్నవించారు. హౌస్ రిమాండ్‌కి సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును లూథ్రా వివరించారు. ఇందుకు గౌతం నవలాఖ కేసును ఉదహరించారు.




## చీప్ పాలిటిక్స్.. ఆధారాలు ఉన్నా అవినాష్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదు?

ఏపీలో వైసీపీ ప్రభుత్వం చీప్ పాలిటిక్స్‌ను ప్రజలు ఇప్పుడిప్పుడే అర్ధం చేసుకుంటున్నారు. దీంతో తన అవినీతిని అందరికీ అంటించే పనిలో జగన్ ఉన్నారని ప్రజలు కామెంట్ చేస్తున్నారు. అదే సమయంలో ఆరోపణలు వచ్చాయి కాబట్టే చంద్రబాబును అరెస్ట్ చేసి సీఐడీ అధికారులు విచారణ చేస్తున్నారంటూ వీరలెవల్లో స్టేట్‌మెంట్ ఇచ్చిన ఏపీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి సోషల్ మీడియాలో నెటిజన్‌లు కౌంటర్లు ఇస్తున్నారు. మరి బాబాయ్‌ను హత్య చేసినట్లు ఆధారాలు కూడా ఉన్నా.. వైసీపీ ఎంపీ అవినాష్‌రెడ్డిని పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయడం లేదనేదే ఇక్కడ ముఖ్యమైన పాయింట్. ఆర్థికపరమైన కేసులో ఆరోపణలు ఉంటేనే అరెస్ట్ చేసిన పోలీసులు.. మర్డర్ కేసులో స్పష్టమైన ఆధారాలు ఉన్నా ఎందుకు అరెస్ట్ చేయడం లేదో కూడా సజ్జల వివరిస్తే బాగుండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. వివేకా హత్యకేసుకు సంబంధించి సీబీఐ అధికారులు ఆధారాలు సేకరించినా, ఛార్జిషీట్లు దాఖలు చేసినా పోలీసులు మాత్రం అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయకుండా వెనకడుగు వేస్తున్నారు. అవినాష్ అరెస్టు కాకపోవడానికి బీజేపీ –వైసీపీ మధ్య అనుబంధం కూడా ఒక కారణమని పలువురు అనుమానిస్తున్నారు. చట్టం ముందు అందరూ సమానమే అన్న సూక్తి అవినాష్ రెడ్డి విషయంలో ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నిస్తున్నారు. అలాగే చంద్రబాబు అరెస్ట్ వెనుక కూడా కేంద్ర ప్రభుత్వం ఉండొచ్చనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జగన్‌కు మద్దతిస్తే తమకు ఏ అంశంలోనూ ఎదురుచెప్పడన్న ఆత్మవిశ్వాసం కేంద్ర ప్రభుత్వ పెద్దలకు ఉండే అవకాశం ఉంది. ఇప్పటికే రాజధాని, పోలవరం, ప్రత్యేక హోదా వంటి కీలక అంశాలను జగన్ కేంద్రం దగ్గర తాకట్టు పెట్టాడు. ఎవరు ఎవరికి మద్దతు ఇచ్చినా.. ఇక్కడ ఏది ధర్మం.. ఏది చట్టం అనేది ప్రజలకు సంబంధించిన విషయం. అవినాష్ రెడ్డిని అరెస్టు చేస్తే ఏపీ అట్టుడికి పోతుందా? ఆయనేమైనా గొప్ప ప్రజా నాయకుడా? అవినాష్ రెడ్డిని అరెస్టు చెయ్యడం సీబీఐకి తలకు మించిన భారంగా పరిణమించిందా? సీబీఐ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయలేని అవసాన దశలో ఉందా? అవినాష్‌ను అరెస్ట్ చేయడానికి సీబీఐ ఎందుకు ఆపసోపాలు పడుతోంది? అనేవి ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. చంద్రబాబు జైలుకి వెళ్ళడానికీ, అవినాష్‌రెడ్డి బయటే ఉండటానికి వెనుక ఉన్న రాజకీయ ఉద్దేశాలు తేలిగ్గానే అర్థమైపోతున్నాయి. అయితే ఈ రెండు సంఘటనలకు మధ్య చట్టపరమైన, న్యాయపరమైన ప్రాతిపదికలు చాలా సంక్లిష్టమైనవి. ఇంటర్ ప్రెటేషన్లను బట్టి, వాదనలతో కోర్టును కన్విన్స్ చేయడాన్ని బట్టి న్యాయస్థానాల నిర్ణయం ఆధారపడి ఉంటుంది. దీన్ని సామాన్య ప్రజలు తేలిగ్గా అర్థం చేసుకోలేరు. అయితే ధర్మం అనేది అందరికీ అర్థమవుతుంది. ఇంగిత జ్ఞానమూ, వివేకం, విచక్షణలే ధర్మ నిర్ణయానికి ప్రాతిపదికలు అని చెప్పవచ్చు. న్యాయమూర్తులకు ధర్మం తెలిసినా చట్టం ప్రాతిపదికన మాత్రమే నిర్ణయం తీసుకుంటారు. అందుకే కోర్టులకు కళ్లు, చెవులు ఉండవని నానుడి ఉంది. చంద్రబాబు అరెస్ట్ నుంచి రిమాండ్ విధించడం వరకు జరిగిన అన్ని పరిణామాలు చట్టబద్ధమైనవే కావచ్చు. కానీ ధర్మబద్ధం కాదని ప్రజలు భావిస్తున్నారు. మరి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ధర్మబద్ధంగా ఆలోచిస్తారా లేదా అన్నదే ఆసక్తికరంగా మారింది.




అమరావతి: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు డబ్బులు తీసుకున్నట్లు నిరూపణ కాలేదని మాజీ అడ్వకేట్ జనరల్ రామకృష్ణారెడ్డి చెప్పారు. రిమాండ్ రిపోర్టులో చాలామంది ఉంటే కేసులో 37వ వ్యక్తిగా ఉన్న చంద్రబాబును ఎలా అరెస్టు చేశారో అర్థంకావడంలేదన్నారు. ఈ కేసు బాబు విషయంలో నిలబడదని రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ చంద్రబాబు రిమాండ్ రిపోర్టును బట్టి చూస్తే ఏదైనా అలిగేషన్ ఉన్నప్పుడు, అదే అంశంలో 36 మంది బయట ఉండగా.. 37వ వ్యక్తిగా ఉన్న చంద్రబాబుపై ఎలాంటి అవిడెన్స్ లేకుండా ఆయనను అరెస్టు చేయడం సముచితంగా లేదని, రాజకీయ కక్షతోనే అరెస్టు చేసినట్లు కనబడుతోందన్నారు. అయితే రెండేళ్ల తర్వాత చంద్రబాబును అరెస్టు చేయడం ఏంటని రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. మరొకటి చంద్రబాబే డైరెక్టుగా డబ్బు తీసుకున్నట్లు ఆధారాలు లేకుండా అరెస్టు చేయడం సరికాదన్నారు. రిమాండ్ రిపోర్టులో కూడా చంద్రబాబు డబ్బు తీసుకున్నట్లు ఎక్కడా లేదన్నారు. సెక్షన్లన్నీ నాన్ బెయిలబుల్ పెట్టారని, 409 సెక్షన్ పెట్టినందుకు ఆధారం కూడా చూపించాలని, ఆ డబ్బును దుర్వినియోగం చేసినట్లు ఆధారాలు చూపిస్తేనే కేసు నిలుస్తుందని లేకపోతే నిలవదని రామకృష్ణారెడ్డి చెప్పారు. చంద్రబాబుపై ఇది రాజకీయ కక్ష చర్య తప్పితే ఇంకొకటి కాదన్నారు. రిమాండ్ రిపోర్టులో 36 మందిని ఎక్కడెక్కడ ఎప్పుడెప్పుడు ఏ పరిస్థితిలో అదుపులోకి తీసుకుంది.. బెయిల్‌పై విడుదల చేసింది రిమాండ్ రిపోర్టులో స్పష్టంగా లేదని.. ఇవన్నీ చూపించడంలో పోలీసులు విఫలమయ్యారని రామకృష్ణారెడ్డి అన్నారు.




హైదరాబాద్: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో తన స్టేట్‌మెంట్ ఆధారంగానే కేసు పెట్టారనడం దిగ్భ్రాంతికరమని విశ్రాంత ఐఏఎస్ అధికారి, గతంలో ఏపీ ప్రభుత్వంలో ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా వ్యవహరించిన పీవీ రమేశ్ అన్నారు.

ఈ కేసుపై గతంలో ఆయన సీఐడీకి లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చారు. తాజాగా తెదేపా అధినేత చంద్రబాబు అరెస్ట్ తదితర పరిణామాల నేపథ్యంలో పీవీ రమేశ్ స్పందించారు.

**ఎండీ, కార్యదర్శి పాత్రే ప్రధానం.. వారి పేర్లేవీ? :** "నా వాంగ్మూలంతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారనడం హాస్యాస్పదం. నేను అప్రూవర్‌గా మారారనే ప్రచారం అవాస్తవం. అసలు ఫైలే లేకుండా కేసులు ఎలా పెడతారు?స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఆర్థికశాఖ ఏ తప్పూ చేయలేదు. సీఐడీ తీరుపై అనుమానం కలుగుతోంది. నేను చెప్పింది సీఐడీ తనకు అనుకూలంగా మార్చుకుందని నా అనుమానం. గతంలో నిధులు విడుదల చేసిన వారిలో కొందరి పేర్లు కేసులో లేవు. స్కిల్ డెవలప్‌మెంట్ ఎండీ, కార్యదర్శి పాత్రే ప్రధానం.. వారి పేర్లు ఎందుకు లేవు?

**అధికారులను కాకుండా మాజీ సీఎంను అరెస్ట్ చేయడమేంటి? :** సీఎంగా ఉండేవారు కొన్ని వందల అంశాలను పర్యవేక్షిస్తారు. ఆయా శాఖల అధికారులే ప్రధాన బాధ్యత వహించాలి. ప్రతి బ్యాంక్ అకౌంట్‌లో ఏం జరుగుతుందో సీఎంకి ఏం తెలుస్తుంది? ఆనాడు విధాన నిర్ణయం తీసుకున్న ఫైల్స్ ఏమయ్యాయి? స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఫైల్స్ చూస్తే స్పష్టంగా తెలుస్తుంది. సీఎం అధికారుల మీద ఒత్తిడితెచ్చి డబ్బులు రిలీజ్ చేయించడం జరగదు. స్కిల్ డెవలప్‌మెంట్‌పై రాసిన నోట్ ఫైల్స్ ఏమయ్యాయి?తప్పు చేసిన అధికారులను కాకుండా మాజీ సీఎంను అరెస్ట్ చేయడమేంటి? అధికారుల తప్పులను నాయకులకు ఎలా ఆపాదిస్తారు?"అని పీవీ రమేశ్ ప్రశ్నించారు.

## చంద్రబాబు అరెస్ట్‌పై మండిపడ్డ సీపీఐ



అనంతపురం: టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్‌పై సీపీఐ నేతలు మండిపడ్డారు. సోమవారం ఉదయం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో దుకాణాలను ఆ పార్టీ నేతలు బంద్ చేయించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ... ప్రతిపక్షాలు విమర్శలు చేస్తే జైలుకు తరలించాలని చూస్తున్నారన్నారు. జగన్ అన్ని వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని ఆరోపించారు. సొంత పార్టీ ఎంపీని కూడా హింసించి రాష్ట్రానికి రాకుండా చేస్తున్నారని విమర్శించారు. అచ్చెన్నాయుడు, మార్గదర్శిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. తల, తోక లేని కేసుకు బాబుని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. సీఐడీని వైసీపీ ప్రైవేట్ సైన్యంగా మార్చుకున్నారన్నారు. వారికి చట్టాలు లేవు, ఎవరిని అరెస్ట్ చేయమంటే వారిపై జైల్లో పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. రేపు లోకేశ్‌ను కూడా అరెస్ట్ చేస్తామంటారని... వారిని భౌతికంగా లేకుండా చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంతని ఎదుర్కువడానికి అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు ఇండియా కూటమి లోకి రావాలని జగదీష్ కోరారు.

# నాకోసం వందలాది కుటుంబాలను ఇబ్బంది పెట్టొద్దు: ఎమ్మెల్యే కోటంరెడ్డి



నెల్లూరు: తెదేపా అధినేత చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా ఏపీ బంద్‌కు ఆ పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో నెల్లూరులో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేశారు. పోలీసుల వైఖరిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను నివాసముంటున్న మాగుంట లేఔట్‌ను అష్టదిగ్బంధం చేశారని మండిపడ్డారు. తనను మూడు రోజులుగా నిర్బంధించి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. "మూడు రోజులుగా మాగుంట లేఔట్‌ను అష్టదిగ్బంధం చేశారు. నాకోసం వందలాది కుటుంబాలను ఇబ్బంది పెట్టొద్దు. నన్ను రమ్మంటే ఏ పోలీస్‌స్టేషన్‌కైనా వస్తా. నా ఆఫీసులోనే ఉంటా.. అక్కడైనా అరెస్ట్ చేయండి. గృహనిర్బంధం పేరుతో నా సిబ్బందిని కూడా రాకుండా చేస్తున్నారు" అని కోటంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జిగేల్ డ్రెస్సింగ్ డ్రెస్సింగ్ లో జాన్వీ హొయలు

బాలీవుడ్ బ్యూటీ జాన్వీకి స్పెషల్ గా పరిచయం అవసరం లేదు. శ్రీదేవి కూతురిగా సినిమాల్లోకి రాకముందు నుంచీ పరిచయమే. ఆ హోదాలోనే ఇండస్ట్రీలోనే అడుగుపెట్టింది. జాన్వీ తన సినీ కెరీర్ మొదలుపెట్టి ఐదేళ్లు అవుతోంది. అయితే, ఇప్పటి వరకు చెప్పుకోదగిన హిట్ మాత్రం అందుకోలేకపోయింది. తాజాగా, ఈ బ్యూటీ 'బవాల్'అనే మూవీలో నటించింది. ఈ మూవీలో ఆమెకు జోడిగా వరుణ్ ధావన్ నటించారు. సాజిద్ నడియద్ వాలా నిర్మించిన ఈ సినిమాకి, నితేశ్ తివారి దర్శకత్వం వహించాడు. డైరెక్ట్ గా ఓటీటీలో విడుదల కాగా, బాగానే ఆకట్టుకుంది. దక్షిణాదిన కూడా సత్తా చాటేందుకు ట్రై చేస్తోంది. కాగా, సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ చురుకుగా ఉంటుంది. ఈ క్రమంలో ఆమె తాజాగా ఓ వీడియో విడుదల చేసింది. ఆ వీడియోలో ఆమె వివిధ రంగుల దుస్తుల్లో మెరిసిపోయింది. అన్నీ జిగేల్ జిగేల్ మనే దస్తులు కావడం విశేషం. ఈ వీడియో ఫ్యాన్స్ ని విపరీతంగా




ఆకట్టుకుంటోంది. ఒక్కో రంగు డ్రెస్ లో ఒక్కోలా ముస్తాబై, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం విశేషం. ఇక, ఈ బ్యూటీ తెలుగులో దేవర మూవీతో గ్రాండ్ గా లాంఛ్ కాబోతోంది. తెలుగులో మొదటి సినిమానే ఆమెకు ఎన్టీఆర్ తో కలిసి నటించే అవకాశం రావడం విశేషం. ఈ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తున్నాడు. ఈ మూవీలో జాన్వీ లుక్ ని గతంలోనే రివీల్ చేశారు. ఈ మూవీలో ఆమె డీగ్లామర్ లుక్ లో కనిపిస్తుందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, మరో వైపు ఈ బ్యూటీ తమిళంలోనూ అడుగుపెట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఓ సినిమా ఒకే అయినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. బ్యాలెన్స్ గా అటు తెలుగులోనూ, ఇటు తమిళంలోనూ తన కెరీర్ ని కంటిన్యూ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. వరసగా, రెండు హిట్లు పడితే, ఇక దక్షిణాదిన జాన్వీ కెరీర్ కి ఎలాంటి డోకా లేదనే చెప్పొచ్చు.

## ఆ నటుడి భార్య అప్పుడే సెకెండ్ లీడ్స్!

మాలీవుడ్ బ్యూటీ నజ్రియా నజీమ్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. 'అంటే సుందరానికీ' సినిమాతో లాంచ్ అయిన అమ్మడు అటుపై మళ్లీ కనిపించలేదు. ఆ సినిమా వైఫల్యంతో అవకాశాలు రాలేదు. ఆమె కూడా ఇక్కడ జర్నీని అంత సీరియస్ గా తీసుకుని ప్రయత్నాలు చేసినట్లు కనిపించలేదు. మరి ఇక్కడ తాను సాంధించలేనిది భర్త ఫహాద్ ఫాజిల్ సాధిస్తున్నాడని అనుకుందో! ఏమో గానీ ఇక్కడ కెరీర్ వెరీ లైట్ అనేసింది. అయితే మాలీవుడ్ లో మాత్రం కొన్నాళ్ల పాటు బాగానే సినిమాలు చేసింది. 2014 వరకూ బిజీ నటిగానే కొనసాగింది. పహాద్ తో వివాహం తర్వాత సినిమాలు అక్కడా పెద్దగా చేయలేదు. అప్పటి నుంచి ఇప్పటివరకూ సెలక్టివ్ గా నాలుగైదు సినిమాలు చేసింది. అప్పటివరకూ బిజీ నటిగా కొనసాగిన అమ్మడు ఒక్కసారిగా ఇలా వేగం తగ్గించే సరికి కుటుంబ జీవితాన్నే కోరుకుంటుందని భావించారు. కానీ టాలీవుడ్ లో ఎంట్రీ



ఇచ్చిన తర్వాత అమ్మడి కెరీర్ మళ్లీ అన్ని చోట్లా స్పీడప్ అవుతుందని భావిం చారు. కానీ అలా జరగలేదు. అన్ని చోట్లా అదే పరిస్థితి కనిపిస్తుంది. తాజాగా సూర్య హీరోగా సుధ కొంగర దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇందులో నజ్రియా సెకెండ్ లీక్ కి ఎంపికైందని కోలీవుడ్ లో ప్రచారం సాగుతోంది.

మెయిన్ లీడ్ లో శంకర్ కుమార్తె అదితి శంకర్ ని తీసుకున్నట్లు ప్రచారం లో ఉంది. ఆమె గనుక లాక్ అయితే నజ్రియా సెకెండ్ లీడ్ లోనూ..లేకపోతే మెయిన్ లీడ్ కి ప్రమోట్ అయ్యే అవకాశం ఉందని వినిపిస్తోంది. ఏది ఏమైనా నజ్రియాకిది సెకెండ్ ఇన్నింగ్స్ అని చెప్పాలి. వివాహం తర్వాత గ్యాప్ కొంతవరకూ ప్రతికూలత చూపుతున్నట్లే కనిపిస్తోంది. సొంత భాషలో కూడా సినిమాలు చేయకపోవడం ఆశ్చర్యంగానే ఉంది. అయితే నజ్రియా నిర్మాతగా మాలీవుడ్ లో మూడు సినిమాలు నిర్మించింది. ప్రస్తుతం నాల్గవ సినిమా సెట్స్ లో ఉంది. నిర్మాతగా బిజీ అవ్వడంతోనూ నజ్రియా నటనపై అనాసక్తి గా ఉండొచ్చు.




# ఇక ఆశలన్నీ వచ్చే ఏడాది చిత్రాలపైనే..!




సినిమా ఇండస్ట్రీకి 2023 సంవత్సరం కొంచెం ఇష్టం కొంచెం కష్టం అన్నట్టుగా నిలిచింది. ఈ ఏడాదిలో మరో మూడు నెలలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ మూడు నెలల్లో గొప్ప చిత్రాలు, అద్భుతమైన ఇండస్ట్రీ హిట్ చిత్రాలు వస్తాయనే నమ్మకం ఏ ఒక్కరిలో కనిపించడం లేదు. ఇప్పటి వరకు వచ్చిన సినిమాల మాదిరిగానే ఒక మోస్తరు గా ఇక ముందు రాబోయే సినిమాలు ఉంటాయేమో. ఈ ఏడాది లో ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ హిట్ అనే పదాలు పెద్దగా వినిపించలేదు. ఏడాది ఆరంభంలో చిరంజీవి ఇంకా బాలకృష్ణ లు సందడి చేశారు కానీ ఆ తర్వాత యంగ్ హీరోలు, సీనియర్ హీరోలు ఎవరు కూడా పెద్దగా సక్సెస్ లు దక్కించుకున్న దాఖలాలు లేవు. కనుక సినీ ప్రేక్షకులు మరియు ప్రేమికులు వచ్చే ఏడాది సినిమాల కోసం వెయిటింగ్ చేస్తున్నారు. వచ్చే ఏడాది ఆరంభం లోనే మహేష్ బాబు సినిమా గుంటూరు కారం విడుదల కాబోతుంది. ప్రాజెక్ట్ కే 'కల్కి' సినిమా కూడా సంక్రాంతికి రావాల్సి ఉన్నా వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాస్త లేట్ అయినా కూడా సమ్మర్ లో కల్కి విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా సమ్మర్ లో పుష్ప 2 మరియు దేవర సినిమాలు విడుదల అవ్వబోతున్నాయి. సంక్రాంతి మొదలుకుని సమ్మర్, దసరా ఇతర సీజన్ లలో టాలీవుడ్ స్టార్ హీరోల సినిమాలు బ్యాక్ టు బ్యాక్ విడుదల అవ్వబోతున్నాయి. ఈ ఏడాది మిస్ చేసుకున్న రామ్ చరణ్, అల్లు అర్జున్, ఎన్టీఆర్, మహేష్ బాబు ఇంకా పలువురు స్టార్ హీరోల సినిమాలు వచ్చే ఏడాది లోనే విడుదల అవ్వబోతున్నాయి. కనుక అభిమానులు చాలా ఆసక్తిగా వచ్చే ఏడాది వైపు చూస్తున్నారు.

# బాక్సాఫీస్ బ్లాస్ట్.. మరో చిన్న సినిమా బీభత్సం




ఎప్పుడు ఏ మూవీ ఆడియన్స్ కి కనెక్ట్ అవుతుందో చెప్పడం కష్టం. కొన్ని చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయ్యి మౌత్ టాక్ తో జనాల్లోకి వెళ్లిపోతాయి. లాంగ్ రన్ లో కలెక్షన్స్ సునామీ సృష్టిస్తాయి. తెలుగులో ఈ ఏడాది అలా బలగం, బేబీ సినిమాలు అంచనాలకి మించి రికార్డు కలెక్షన్స్ సొంతం చేసుకున్నాయి. ఇతర భాషలలో కూడా అలాంటి కోవలోకి కొన్ని సినిమాలు వస్తాయి. మలయాళంలో రిలీజ్ అయినా ఆర్డీఎక్స్ మూవీ అలా అండర్ రేటెడ్ మూవీ జాబితాలోకి వస్తుంది. దుల్కర్ సల్మాన్ కింగ్ ఆఫ్ కోత మూవీతో పాటుగా ఈ చిత్రం రిలీజ్ అయ్యింది. కొత్త యాక్టర్స్ తోనే సుమారు 20 కోట్ల బడ్జెట్ తో యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథతో ఈ మూవీ చేశారు. ఈ మూవీ రికార్డు స్థాయిలో కలెక్షన్స్ సొంతం చేసుకుంటూ మలయాళంలో బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. ఓ వైపు తెలుగులో మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి హవా నడుస్తోంది, మరో వైపు ఇండియన్ వైడ్ గా జవాన్ మూవీ మానియా సాగుతోంది. ఇంత వేవ్ లో కూడా ఓవర్సీస్ లో ఆర్డీఎక్స్ మూవీ ఏకంగా 25 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేయడం విశేషం. ఇక కేరళలో అయితే 15 రోజుల్లో 42 కోట్ల గ్రాస్ ని రాబట్టింది. రెస్ట్ ఆఫ్ ఇండియాలో 3 కోట్ల గ్రాస్ సొంతం చేసుకుంది. ఇలా ఇప్పటి వరకు 70 కోట్ల వరకు కలెక్షన్స్ ని ఆర్డీఎక్స్ మూవీ కలెక్ట్ చేయగలిగింది. లాంగ్ రన్ లో ఈ కలెక్షన్స్ మరింత పెరిగే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. మలయాళంలో 20 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన సినిమా అంటే పెద్ద రేంజ్ అని చెప్పాలి.

అయితే హీరోలుగా చేసిన ముగ్గురు కుర్రాళ్ళు కొత్తవాళు కావడంతో అండర్ రేటెడ్ మూవీగానే ప్రాజెక్ట్ అయ్యింది. దుల్కర్ సల్మాన్ సినిమాకి పోటీగా రిలీజ్ అయిన ఈ యాక్షన్ చిత్రం రేసులో టాప్ లోకి వచ్చింది. లాంగ్ రన్ లో ఈ సినిమా కలెక్షన్స్ మరింత పెరిగే ఛాన్స్ ఉందనే మాట వినిపిస్తోంది. మరి ఈ మూవీపైన టాలీవుడ్ నిర్మాతలు ఏమైనా ఫోకస్ చేసి తెలుగులో డబ్బింగ్ చేసే ప్రయత్నం చేస్తారేమో చూడాలి.

# హీటెక్కిస్తున్న అలియా.. స్టన్ అయ్యేలా..

యూత్ లో మంచి క్రేజ్ ఉన్నా గ్లామర్ పాత్రల కన్నా వైవిధ్యమైన పాత్రలు పోషించి తన కెరీర్‌ను కొత్తదారిలో తీసుకెళ్లింది బాలీవుడ్ భామ అలియా భట్. ఆర్ఆర్ఆర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఈ ముద్దుగుమ్మ.. రీసెంట్ గానే తల్లై మాతృత్వపు మాధుర్యాన్ని కూడా ఆస్వాదిస్తోంది. అయితే ఇప్పుడు ఆమెకు హాట్ వీడియోస్ నెట్టింట్లో తెగ చక్కర్లు కొడుతున్నాయి. అవి చూసిన నెటిజన్లు, అభిమానులు షాక్ అవుతున్నారు. వివరాల్లోకి వెళితే.. అలియా భట్.. తల్లయ్యాకా నటించిన చిత్రాల్లో రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ ఒకటి. రణ్‌వీర్ సింగ్ తో కలిసి ఈ చిత్రంలో నటించింది. ఈ ఏడాది జులైలో రిలీజైన ఈ రొమాంటిక్ కామెడీ ఫ్యామిలీ డ్రామా.. బాక్సాఫీసు వద్ద మంచి హిట్‌గా నిలిచింది. రూ. 300కోట్ల రూపాయలు వరకు



వసూలు చేసింది. అలాగే ప్రతిష్ఠాత్మకమైన బుసాన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రదర్శితం కానున్న సినిమాల జాబితాలో నిలిచింది. ప్రముఖ నిర్మాత, నటుడు, దర్శకుడు కరణ్ జోహార్.. చాలా కాలం తర్వాత మెగా ఫోన్ పట్టి ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సీనియర్ నటులు ధర్మేంద్ర, జయా బచ్చన్, షబానా అజ్మీ ఇతర కీలక పాత్రలు పోషించారు. అయితే ఈ చిత్రంలో అలియా స్మోకింగ్, కొన్ని హాట్ సీన్స్ లో నటించింది. ఇప్పుడీ సినిమా అమెజాన్ ప్రైమ్ లో సైలంట్ గా వచ్చేసింది. మంచి రెస్పాన్స్ కూడా వస్తోంది. ఈ క్రమంలోనే సినిమలోని అలియా గ్లామర్ బాగా ఫోకస్ అయింది. అందరీ దృష్టిని ఆకర్షించింది. ఎందుకంటే సినిమాలోని అలియాకు సంబంధించిన స్మోకింగ్, హాట్ అండ్ రొమాంటిక్ సీన్స్ నెట్టింట్లో బాగా వైరల్ గా మారాయి. ఇది చూసిన నెటిజన్లు, అలియా అభిమానులు షాక్ అవుతున్నారు. పెళ్లితో పాటు తల్లైన అలియా.. ఇలాంటి సన్నివేశాల్లో నటిస్తుందని వారంతా ఊహించుకోకలేకపోయారు. అదే సమయంలో అలియా ఎంతో అందంగా సూపర్ హాట్ గా ఉందంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా, అలియా భట్.. ఇటీవలే ఉత్తమ నటిగా జాతీయ అవార్డుకు ఎంపికైన సంగతి తెలిసిందే. గంగూబాయి కాఠియావాడి సినిమాలోని నటనకుగాను ఆమెకు ఈ పురస్కారం దక్కింది. అలాగే ఆమె ఇటీవలే హార్ట్ స్టోన్ అనే ఓ హాలీవుడ్ సినిమాతోనూ అభిమానుల ను పలకరించింది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులే పడ్డాయి.

## వాణీకపూర్ నెవ్వర్ బిఫోర్ హాట్ లుక్ వైరల్

'వార్' బ్యూటీ వాణీ కపూర్ ఫ్యాషన్ సెన్స్ నేటితరానికి స్ఫూర్తి. నటన, డ్యాన్స్, ఫిట్‌నెస్ లేదా మోడలింగ్ ఏ కోణంలో చూసినా వాణి కపూర్ ని వేలెత్తి చూపలేం. తన అద్భుత నటనా నైపుణ్యంతో పాటు ఫ్యాషన్ సెన్స్, ప్రత్యేకమైన శైలి అందరికీ ఒక ప్రేరణ. పక్కింటి అమ్మాయి లుక్ అయినా బికినీ లుక్ అయినా వాణీ ప్రత్యేకత గురించి యూత్ మాట్లాడుతుంది. తాజాగా వాణి కపూర్ బాడీకాన్ దుస్తులు ధరించి వంపులను ఆవిష్కరించిన తీరు హాట్ టాపిక్ గా మారింది. స్ట్రాపీ స్లీవ్‌లు, %ఖ%-నెక్‌లైన్ టాప్ ధరించి బ్లాక్ కలర్ గాగుల్స్ తో వాణీ ఎంతో స్టైలిష్ గా కనిపిస్తోంది. క్యూట్ అండ్ హాట్ పర్ఫెక్ట్ ఫ్యూజన్ లుక్ ఇది. ప్రస్తుతం ఈ గెటప్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. వాణీ ప్రతిసారీ లుక్ పరంగా వైవిధ్యం కోసం పాకులాడుతుంది. అంతేకాదు ఇటీవల పూర్తిగా సైజ్ జీరో లుక్ లోకి మారిపోయాక ఆరోగ్యం ఫిట్ నెస్ పరంగాను ఈ బ్యూటీ చాలా ప్రయాసలు పడుతోందని అర్థమవుతోంది. వాణీ ఇటీవల బ్యాక్ టు



బ్యాక్ మూడు పాన్ ఇండియా చిత్రాల్లో వాణీ నటిస్తోంది. 2013లో రొమాంటిక్ కామెడీ చిత్రం 'శుద్ధ్ దేశీ రొమాన్స్'లో తన సినీ రంగ ప్రవేశం చేసిన వాణీ ఉత్తమ అరంగేట్ర నాయికగా ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందుకుంది. ఆ తర్వాత బేఫిక్రే చిత్రంలో తనదైన నటనతో మెప్పించింది. తెలుగులో ఆహా కళ్యాణం లో నటించినా కానీ సినిమా డిజాస్టరైంది. తెలుగుకు ఈ భామ సూట్ కాలేదని విమర్శల పాలైంది. ఆ తర్వాత యాక్షన్ చిత్రాలైన వార్ – బెల్ బాటమ్ లలో వానీ నటనకు ప్రశంసలు అందుకుంది. రొమాంటిక్ కామెడీ చిత్రం 'చండీగఢ్ కరే ఆషికి'లో లింగమార్పిడి మహిళగా అద్భుత నటనతో మరోసారి నటిగా మంచి పేరు తెచ్చుకుంది. ఈ చిత్రంలో వాణీ పోషించిన పాత్ర అన్ని వర్గాల దృష్టిని ఆకర్షించింది. అలాగే లింగమార్పిడి అమ్మాయి పాత్రను పోషించిన ఏకైక ప్రముఖ బాలీవుడ్ నటిగా రికార్డులకెక్కింది. ఈ చిత్రంలో ఆమె అద్భుతమైన నటనకు ఇండస్ట్రీ వర్గాల నుంచి బోనస్ ప్రశంసలు కురిసాయి. 'చండీగఢ్ కరే ఆషికి' , షంషేరాలోను అద్భుతంగా నటించింది. దినేష్ విజన్ ప్రాజెక్ట్ ... అషిమ్ అహ్లువాలియాతో అలాగే మరొకటి నిఖిల్ అద్వానీ ప్రొడక్షన్స్ తో సినిమాలు చేస్తోంది. ఇటీవల పలువురు దర్శకులు వినిపించిన కథలు విన్న వాణీ వాటికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉందిట.

# పర్యావరణం, పచ్చదనం లేని సమాజాన్ని ఊహించలేం: ముఖ్యమంత్రి కేసీఆర్



హైదరాబాద్: అడవులు, పర్యావరణం, పచ్చదనం లేని సమాజాన్ని మనం ఊహించలేమని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అందుకే తెలంగాణ ఏర్పాటైన తొలినాళ్లలోనే సమతుల్య పర్యావరణం కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని చెప్పారు. ఇప్పుడు దశాబ్ది తెలంగాణలో ఆ సంకల్పం ఫలితాలు చూస్తున్నామని వెల్లడించారు. అడవుల పునరుద్ధరణ, పచ్చదనం పెంపు కోసం ప్రభుత్వం సంకల్పించిన తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి అన్ని వర్గాల మద్దతు లభించటంతో నేడు మనం అద్భుతమైన ఫలితాలను చూస్తున్నామని తెలిపారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అడవుల రక్షణ కోసం ఆత్మార్పణం చేసిన అమరులకు సీఎం కేసీఆర్ శ్రద్ధాంజలి ఘటించారు. హైదరాబాద్ లాంటి కాంక్రీట్ కీకారణ్యంలో కూడా ఊహించనంత పచ్చదనం పెరగడంతో అంతర్జాతీయ ఉద్యానవన ఉత్పత్తిదారుల సంఘం అందించే వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డ్- 2022 హైదరాబాద్‌కు దక్కిందన్నారు. అభివృద్ధి ఎంత సాధించినా, సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా ప్రకృతి పరిరక్షణ మన ప్రాథమిక ధ్యేయమని స్పష్టం చేశారు. పర్యావరణ పరంగా తగిన రక్షణ చర్యలు చేపట్టని ఫలితమే గ్లోబల్ వార్మింగ్ రూపంలో చూస్తున్నామని వెల్లడించారు. అందుకే మనతోపాటు, భవిష్యత్ తరాలు కూడా ఈ పుడమిపై జీవించే హక్కును కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ దిశగా అటవీ శాఖ చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయమని చెప్పారు. హరిత తెలంగాణ కోసం మన లక్షిత పచ్చదనం 33 శాతం సాధించేదాకా కలిసికట్టుగా పనిచేద్దామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇదే సమయంలో అటవీ రక్షణ కోసం కార్యదీక్షతో పనిచేసిన అధికారులు, సిబ్బంది 22 మంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని, వారి అంకితభావం మనందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. అడవుల రక్షణ కోసం ఆత్మార్పణం చేసిన అమరులకు హృదయ పూర్వక శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆశయాలు సజీవంగా ఉండాలంటే ప్రభుత్వం అమలు చేస్తున్న 'జంగల్ బచావో-జంగల్ బడావో' నినాదాన్ని చిత్తశుద్ధితో మనం అమలు చేయాలన్నారు. సమాజంలోని ప్రతీ ఒక్కరూ ఆ దిశగా ప్రతిజ్ఞ తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

# మంత్రి కేటీఆర్‌కు రాఖీ కట్టిన రుద్ర రచన

హైదరాబాద్: తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఐటీ ఉద్యోగిని రుద్ర రచన రాఖీ కట్టారు. మంత్రి కేటీఆర్ విదేశీ పర్యటన నుంచి తిరిగి రావడంతో రుద్ర రచన సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. ఇంతకూ రుద్ర రచన ఎవరనేగా మీ సందేహం..? ఆమె ఒకప్పుడు ఓ అనాథ బాలిక. మంత్రి కేటీఆర్ సాయంతో విద్యాభ్యాసం చేసి ఐటీ కంపెనీలో ఉద్యోగం సాధించారు. అంతేకాదు గత ఏడాది తన వేతనంలోంచి రూ.లక్ష సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళంగా కూడా ఇచ్చారు. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామానికి చెందిన రుద్ర రచన చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయి స్థానిక బాల సదనంలో ఉంటూ జగిత్యాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివారు. ఆ తర్వాత హైదరాబాద్ యూసఫ్‌గూడలోని స్టేట్ హోమ్‌లో ఉంటూ పాలిటెక్నిక్ విద్య పూర్తి చేశారు. ఈసెట్ ప్రవేశ పరీక్ష ద్వారా హైదరాబాద్ సీబీఐటీ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ బ్రాంచ్‌లో ఇంజనీరింగ్ సీటు సంపాదించారు. అయితే తల్లిదండ్రులు లేని రుద్ర రచన తన ఇంజనీరింగ్ ఫీజు చెల్లించలేకపోయింది. 2019లో సామాజిక మాధ్యమాల ద్వారా విషయం తెలుసుకున్న మంత్రి ఆమెను ప్రగతి భవన్‌కు పిలిపించుకొని ఇంజనీరింగ్ చదువు పూర్తి అయ్యేందుకు



అవసరమైన ఖర్చులను భరిస్తానని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రుద్ర రచన ఇంజినీరింగ్ ఫీజులు, హాస్టల్ సంబంధిత ఖర్చులను కేటీఆర్ తన వ్యక్తిగత సంపాదన నుంచి భరించారు. కేటీఆర్ ఆర్థిక సహాయంతో ఇంజినీరింగ్ చదివిన రుద్ర రచన.. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో నాలుగు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు సాధించారు. ఆ సందర్భంగా ప్రగతి భవన్‌లో మంత్రిని కలువగా ఆమె చదువు, ఉద్యోగాల గురించి తెలుసుకుని సంతోషపడ్డారు. తనకంటూ ఎవరూ లేకున్నా రుద్ర రచన ఆత్మ విశ్వాసంతో జీవితంలో విజయం సాధించిందని మెచ్చుకున్నారు. అప్పుడు కూడా రుద్ర రచన మంత్రి కేటీఆర్‌కు వెండి రాఖీ తయారు చేయించి కట్టారు.

# అసోంలో కామాఖ్య అమ్మవారిని దర్శించుకున్న కల్వకుంట్ల కవిత



అసోంలోని గువహటిలో ఉన్న కామాఖ్య అమ్మవారిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న కవితకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. కామాఖ్య ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ, దేశ ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించానని తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తారని, సీఎం కేసీఆర్‌ని మరోసారి భారీ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని స్పష్టం చేశారు. నాలుగైదు సంవత్సరాల క్రితం ఒకసారి అమ్మవారిని దర్శించుకున్నానని, తాజాగా కామాఖ్య దేవిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మికతలో భారతదేశం విరజిల్లుతోంది. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో ప్రత్యేకత ఉందని, ఈశాన్య రాష్ట్రాల్లో ముఖ్యమైన అసోంలో ఉన్న కామాఖ్య దేవిని దర్శించుకునే భాగ్యం తనకు కలగడం సంతోషంగా ఉందని చెప్పారు.

# తెలంగాణ గురుకులాలు దేశానికే ఆదర్శం: మంత్రి కొప్పుల



హైదరాబాద్ : తెలంగాణలో విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని బంజారా సేవా భవన్‌లో నిర్వహించిన ట్రాన్సెండ్ ప్రిన్సిపాల్స్ సెమినార్‌లో మంత్రి కొప్పుల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పేద పిల్లలు చదువులో ముందుండాలంటే గురుకుల విద్య ద్వారానే సాధ్యమని విశ్వసించిన సీఎం కేసీఆర్..రాష్ట్రంలో గురుకుల విద్యకు పెద్దపీట వేశారని చెప్పారు. తెలంగాణలో గురుకుల విద్యావిధానంపై దేశంలోనే చర్చ జరుగుతుందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల మంత్రులు తెలంగాణ గురుకుల విద్యాసంస్థలను అధ్యయనం చేసేందుకు వచ్చి వెళుతున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు 293గా ఉన్న గురుకులాలను ఇప్పుడు 1,004కు పెంచుకున్నట్లు వివరాలను వెల్లడించారు. నాడు వసతుల లేమితో ఎంతో మంది విద్యార్థులు గురుకులాల్లో ఇబ్బందులు ఎదుర్కొనే వారని.. నేడు విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తూ మెరుగైన విద్యా విధానం అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం నెలకొల్పిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల గురుకులాల్లో ఎంతో మంది ఉన్నత విద్యను అభ్యసించి విదేశాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించడంతో పాటు అన్ని వసతులు కలిగిన సొంత భవనాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా గురుకుల సిబ్బందిని మంత్రి కొప్పుల అభినందించారు. విద్యార్థులను సొంత బిడ్డలలాగా చూసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్ కార్యదర్శి నవీన్ నికోలస్, తదితరులు పాల్గొన్నారు.

## సింగూరు ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద

సంగారెడ్డి : సింగూరు ప్రాజెక్టుకు వరద నీరు కొనసాగుతున్నది. ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షంతో ప్రాజెక్టులోకి వరద చేరుతున్నది. ఎగువ ప్రాంతాల నుంచి అంతగా వరద తీవ్రత లేదని నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. సోమవారం సాయంత్రానికి ప్రాజెక్టులో 29.293 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఇన్ ఫ్లో 3288 క్యూసెక్కులుగా కొనసాగుతున్నది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు ఉండగా, అవుట్ ఫ్లో 3288 క్యూసెక్కులు బయటకు వెళుతున్నట్లు ప్రాజెక్టు డిప్యూటీ డీఈ నాగరాజు తెలిపారు. కాగా, ప్రతి మూడు గంటలకు ఒకసారి నీటి ప్రవాహం హెచ్చు తగ్గులను గమనిస్తూ అధికారులు ప్రాజెక్టు వద్దే ఉంటున్నారు. ఏక్షణమైనా ఎగువ ప్రాంతం నుంచి వరద తీవ్రత పెరుగొచ్చనే ఆలోచనతో అధికారులు, సిబ్బంది



24 గంటలు ప్రాజెక్టు వద్దే ఉంటూ సందర్శకులను ఎవరిని కూడా ప్రాజెక్టు పైకి అనుమతించడం లేదు. దీంతో సందర్శకులు నిరాశతో వెనుదిరుగుతున్నారు.

# మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన స్వర్ణ కారులు

మహబూబాబాద్ : బీఆర్ఎస్‌లో పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా తొర్రూరు మండలంలోని 65 మంది స్వర్ణ కారులు బీఆర్ఎస్ నాయకుడు రామ సహాయం కృష్ణ కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హనుమకొండలో జరిగిన ఓ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీలో వారికి సముచిత గౌరవం కల్పిస్తామన్నారు. వారి శ్రేయోభిలాషిగా, ఆ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో..తొర్రూరు మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు ఎం.నాగేష్, టి. వెంకన్న, పి. భిక్షపతితోపాటు సభ్యులు చిట్టిమల్ల కిష్టయ్య, పానుగంటి శ్రీనివాస్, ఇటికాల శ్యాంసుందర్, ఇటికాల రాధాకృష్ణ, దాసరోజు రమేష్, దుర్శోజు ఆచారి, దురుసోజు నాగేశ్వరరావు, ప్రసాల భాస్కరాచారి, మోత్కూరి రాజేంద్ర చారి, దాస రోజు జగదీశ్వర చారి, ఇటికాల వేణు, మారోజు శుభాష్, భువనాల నవనీత్, తదితరులు ఉన్నారు. తాము పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని చెప్పారు.

**కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు :** పెద్ద వంగర మండలం అవుతాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హనుమకొండలో జరిగిన ఒక కార్యక్రమంలో వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో పనికర బిక్షం, తోటకూరి బాలకృష్ణ, కత్తుల మహేష్, గద్ద లింగయ్య, రాసాల బిక్షం, గద్ద ఎల్లయ్య, పనికర కొమురయ్య, బందే పెళ్లి ఉప్పలయ్య, బొమ్మర బోయిన వీరమల్లు, గద్ద జంపులు, రాసాల యాకయ్య, కోట రవి తదితరులు ఉన్నారు. అలాగే పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్, పెద్ద వంగర మండలం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ ఆధ్వర్యంలో పెద్ద వంగరకు చెందిన కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఎస్కే ఫరీద్, ఎస్కే జాఫర మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# బీఆర్ఎస్ అభివృద్ధిలో పోటీ పడుతుంటే..

# ప్రతిపక్షాలు తిట్టడంలో పోటీ పడుతున్నాయి : మంత్రి హరీశ్ రావు

సిద్దిపేట : ప్రతి లక్ష జనాభాకు 22 ఎంబీబీఎస్ సీట్లు ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. డాక్టర్ల ఉత్పత్తిలో కూడా రాష్ట్రంమొదటి స్థానంలో ఉందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లాలోని చిన్నకోడూరు మండలం రామాంచలో నూతనంగా నిర్మించిన శ్రీరంగనాయక స్వామి బీఫార్మసీ కళాశాలను మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..8 నెలల్లో అన్ని రకాల అనుమతులు తీసుకొని ఈ సంవత్సరం కాలేజీని ప్రారంభించుకోవడం గొప్ప విషయం అన్నారు. విద్యాలయాలకు ఆలయం సిద్దిపేట. మెడికల్ కాలేజ్, అగ్రికల్చర్ కాలేజ్, వెటర్నరీ కాలేజ్, ఫార్మసీ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ఇలా అన్ని రకాల విద్యలు సిద్దిపేటలో అందుబాటులో ఉన్నాయి. సిద్దిపేట ఒకటే కాదు తెలంగాణలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతున్నాయి. ధాన్యం ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పారు. అదేవిధంగా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐటీ ఐటీ అని మాత్రమే అనేవారు. అదే ఈరోజు ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో హైదరాబాద్‌లో ఐటీతో పాటు గ్రామాల్లో వ్యవసాయం కూడా ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ఐటీ ఉత్పత్తుల్లో తెలంగాణ నంబర్‌వన్‌గా ఉంది. తెలంగాణ వచ్చినప్పుడు 3 లక్షల ఐటి ఉద్యోగాలు ఉంటే ఈరోజు 10 లక్షల ఐటీ ఉద్యోగాలకు తెలంగాణ నిలయంగా మారిందని గుర్తు చేశారు. దేశంలో కోతలు లేకుండా 24 గంటల కరెంటు ఇచ్చే ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ. ప్రధానమంత్రి సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా 24 గంటల కరెంటు ఇవ్వలేకపోతున్నారని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర భాగాన నిలిపేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం పోటీ పడుతుంటే.. ప్రతిపక్షాలు మాత్రం తిట్టడంలో పోటీ పడుతున్నాయి. ఇదే స్ఫూర్తితో ముందుకు పోతామన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా మరింత మంచి కార్యక్రమాలు చేసేందుకు కృషి చేస్తాం. హైదరాబాద్‌లో మాత్రమే జరిగే ఎగ్జిబిషన్లను ఇప్పటినుంచి అన్ని జిల్లాల్లో నిర్వహించాలని నిర్ణయించాం.మహిళా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేసింది ఎగ్జిబిషన్ సొసైటీ అని పేర్కొన్నారు. మంత్రి సబిత మాట్లాడుతూ.. బీఫార్మసీ కాలేజీ అన్ని అనుమతులు పొంది ఈరోజు ప్రారంభించుకోవడం అంటే దాని వెనుక మంత్రి హరీశ్ రావు కృషి ఎంతో ఉందన్నారు. దేశమంతా అభివృద్ధిలో తెలంగాణనే మోడల్ అని చెప్తుంటే తెలంగాణకే సిద్దిపేట మోడల్‌గా నిలిచిందని ప్రశంసించారు. త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేయబోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి లేఖ



నల్గొండ: తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి బహిరంగ లేఖ రాశారు. లేఖలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు."దళితబంధు, బీసీ బంధులో బీఆర్ఎస్ నేతల దోపిడీకి అడ్డుఅదుపు లేదు.నల్లగొండ జిల్లాలో దళితబంధు, బీసీ బంధు లబ్ధిదారుల దగ్గర బీఆర్ఎస్ నేతలు కమీషన్‌లు తీసుకున్నారు.తిరుమలగిరిలో 180 కోట్ల నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేస్తే.. ఆ నిధుల్లో 60 కోట్ల అవినీతి జరిగింది.అసలైన లబ్ధిదారులకు కాకుండా కమీషన్‌లకు కక్కుర్తి పడి బీఆర్ఎస్ కార్యకర్తలనే లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారు.కమీషన్లపై నా దగ్గర ఉన్న ఆధారాలను సీఎంకు పంపిస్తా.. లీగల్‌గా కూడా ఫైట్ చేస్తా" అని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి లేఖలో తెలిపారు.

# చంద్రబాబును అలా.. అరెస్ట్ చేయాల్సింది కాదు



ఢిల్లీ: మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేరు ఎఫ్ఐఆర్‌లో చేర్చకుండా అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఎంపీ, బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్ తప్పుపట్టారు. సోమవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.."చంద్రబాబు అరెస్ట్ సబబు కాదు. తెలంగాణలో నవంబర్ లేదా డిసెంబర్‌లో అసెంబ్లీ, మార్చి లేదా ఏప్రిల్‌లోలోక్ సభ ఎన్నికలు జరుగుతాయి.జమిలీ ఎన్నికలు జరిపేందుకు సన్నాహాలు వేగంగా జరుగుతున్నాయి.ఎప్పుడు కార్యరూపం దాల్చుతాయో మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ నివేదిక వచ్చాక స్పష్టత వస్తుంది. పార్లమెంట్‌లో పెట్టె అందరి అభిప్రాయాన్ని తీసుకొని నిర్ణయం ఉంటుంది. బీఆరెస్ అవినీతి పాలనకు వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు చరమగీతం పాడుతారు. యువతను ఆగం పట్టించి గారడీ చేస్తున్నాడు. నిరుద్యోగ యువత భవిష్యత్‌ను అంధకారంలో నెట్టారు. 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే వాటిని భర్తీ చేయకుండా 30 లక్షల మంది యువతను దగా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో కేసీఆర్‌కి యువత బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటాన్ని బీజేపీ ఉధృతం చేసింది. 30 లక్షల మందికి నిరుద్యోగ భృతిని ఇవ్వలేదు.

రాజకీయ కొలువుల భర్తీపై ఉండే శ్రద్ధ.. ఉద్యోగ భర్తీపై లేదు.పేపర్ లీకేజీ పేరుతో నిరుద్యోగ యువత జీవితాలతో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆడుకున్నారు. మంత్రి కేటీఆర్ పేపర్ లీకేజీ అంశంలో రాజీనామా చేయకుండా ఒకరిద్దరిపై తప్పును నెట్టి తప్పించుకున్నారు. 12వ తేదీన జాబ్ కాలెండర్ విడుదల, ఖాళీల భర్తీ చేయాలంటూ 24 గంటలపాటు దీక్ష చేపట్టనున్నాం. 12వ తేదీన ఇందిరా పార్కు వేదికగా 11 గంటలకు దీక్ష ప్రారంభం అవుతుంది. యువత పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చెయాలి. ఉపాధ్యాయుల భర్తీలు చేపట్టక సర్కార్ బడులన్నీ మూసేసి స్థితికి తీసుకొచ్చారు. చదువుకునే పరిస్థితి నుంచి.. చదువుకొనే పరిస్థితికి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. సెప్టెంబర్ 17వ తేదీన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని పేదప్రజాలకు కానుకగా ఇవ్వబోతున్నారు. "ధన్యవాద్ మోడీజీ" పేరుతో బైక్ ర్యాలీలు నిర్వహిస్తాం" అని లక్ష్మణ్ తెలిపారు.

## చంద్రబాబు అరెస్ట్‌పై బీవీ రాఘవులు ఏమన్నారంటే?...

సంగారెడ్డి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. అవినీతికి పాల్పడినట్టు ఆధారాలు ఉంటే చంద్రబాబునైనా, జగన్ నైనా అరెస్ట్ చేయాల్సిందే అని అన్నారు. కానీ చంద్రబాబుని అరెస్ట్ చేసిన తీరు మాత్రం బాగాలేదన్నారు.



అర్ధరాత్రి, వేల మంది పోలీసులతో ఎఫ్ఐఆర్‌లో పేరు లేకున్నా అరెస్ట్ చేసిన తీరు సరి కాదన్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరు పెట్టి, సాక్షాధారాలతో అరెస్ట్ చేసి ఉంటే బాగుంటుందని చెప్పుకొచ్చారు. కానీ ఇదేదో కావాలనే సీఎం జగన్ కక్షపూరితంగా వ్యవహరించినట్టు ఉందని తెలిపారు. ఈ కేసు 5 సంవత్సరాల నుంచి నడుస్తుంది కానీ అకస్మాత్తుగా ఎన్నికల ముందు అరెస్ట్ చేస్తే రాజకీయంగా లబ్ది పొందాలనే ఉద్దేశంతో చేసినట్టు ఉందని బీవీ రాఘవులు వ్యాఖ్యలు చేశారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై కాంగ్రెస్ నేత వీహెచ్ ఏమన్నారంటే..?

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును ఏపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని కాంగ్రెస్ నేత వి. హనుమంతురావు ఖండించారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. జగన్



కక్షతోనే చంద్రబాబును అరెస్ట్ చేయడాన్ని సరికాదని చెప్పారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదలు పెట్టిన రాజకీయాలను జగన్ ఇంప్లిమెంట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీకార రాజకీయాలు గతంలో లేవు. జగన్ వచ్చాకనే రాజకీయాలు భ్రష్టు పట్టాయని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో ప్రతిపక్ష నేతలను ఇబ్బంది పెట్టలేదని వీహెచ్ పేర్కొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండించిన కమ్మసంఘం



వరంగల్: చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను కమ్మ సేవా సంఘాల సమాఖ్య ప్రతినిధులు ఖండించారు. మాజీ ముఖ్యమంత్రి, జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును అక్రమ అరెస్ట్ పై కమ్మవారి సేవా సంఘాలు సోమవారం నాడు సమావేశం నిర్వహించాయి. ఈ సమావేశంలో కమ్మసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ప్రసాద్‌హాజరయ్యారు ఈ సందర్భంగా కమ్మ సేవా సంఘాల సమాఖ్య ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ. చంద్రబాబు సుపరిపాలనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేశారని చెప్పారు. దేశంలో రాజకీయ నేతలకు మార్గదర్శిగా చంద్రబాబు ఉన్నారన్నారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అక్రమ కేసులు బనాయించడం అన్యాయమన్నారు. రాజకీయ పార్టీలు హుందాగా రాజకీయాలు చేయాలని సూచించారు. ధర్మం, న్యాయం చివరగా గెలుస్తుందన్నారు. రెండు రోజుల్లో చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిరసనలకు కార్యచరణ రూపొందిస్తామని కమ్మ సేవా సంఘాల సమాఖ్య ప్రతినిధులు చెప్పారు.

Printed, Published and owned by VISHWANATH V, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301. and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : VISHWANATH V, Rni Title Code No. TELTEL02115, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com